# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
10-8-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 139

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## దేశంలో కొత్త పొలిటికల్ వేవ్!



3లో

ఒక్కో రాష్ట్రంలో పతనం అవుతున్న సంప్రదాయ రాజకీయ పార్టీలు

పుట్టుకొస్తున్న కొత్త రాజకీయ పార్టీలు

భవిష్యత్తులో బిజెపిని ఢీకొట్టేవి అవే

దేశంలో పాత రాజకీయ పార్టీలకు కాలం చెల్లిందా? సంప్రదాయ రాజకీయ పార్టీలకు ఇక ప్రజాబలం లేనట్టేనా? భారతీయ జనతా పార్టీని ఢీకొట్టే సామర్థ్యం కొత్తగా పుట్టుకొచ్చే పార్టీలకే ఉందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గత దశాబ్దానికి పైగా భారతీయ జనతా పార్టీ తనను తాను ఆవిష్కరించుకుంటుంది.

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్**

అశేష భారతావనిని చుట్టేస్తోంది. కాశ్మీర్ టు కన్యాకుమారిని కవలించింది. ఈ నేపథ్యంలో బిజెపికి ధీటుగా నిలబడేందుకు కాంగ్రెస్ తో పాటు

## కవిత బిసి వ్యూహం!



1000 కార్లతో భారీ కాన్వాయ్
ఆలోచన వెనుక కారణం అదే

తెలంగాణ సమాజం, మీడియా అటెన్షన్ తనవైపు తిప్పుకునేందుకే

అచ్చం కెసిఆర్ ఆలోచనలే..

తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ స్టైల్ వేరు. ఆయన సెంటిమెంటును బలంగా రగిలించగలిగారు. ఆపై ప్రజాకర్షక శైలితో ముందుకు వెళ్లేవారు. కెసిఆర్ ఎప్పుడు ఏ ఉద్యమం చేసినా.. ఏ రాజకీయ కార్యక్రమం చేపట్టినా దానికి భారీ తనం జోడించడం ఆయన ప్రత్యేకత.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ స్టైల్ వేరు. ఆయన సెంటిమెంటును బలంగా రగిలించగలిగారు. ఆపై ప్రజాకర్షక శైలితో ముందుకు వెళ్లేవారు. కెసిఆర్ ఎప్పుడు ఏ ఉద్యమం చేసినా.. ఏ రాజకీయ కార్యక్రమం చేపట్టినా దానికి భారీ తనం జోడించడం ఆయన ప్రత్యేకత. అలానే సక్సెస్ అయ్యారు తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్. రాజకీయంగాను సైతం బలమైన ముద్ర చాటుకున్నారు. అయితే ఇప్పుడు తండ్రి కెసిఆర్ మాదిరిగానే ముందుకు వెళ్తున్నారు కల్వకుంట్ల కవిత. దాదాపు 1000 కార్లతో ర్యాలీ, మహారాష్ట్రకు కార్ల కాన్వాయ్ తో

## 73 లక్షల ఓట్లు ఔట్

- చనిపోయినవారు, రెండు చోట్ల ఓట్లున్నవారు, ఫారాలు సమర్పించని వారితో కలిపి
- తెలంగాణలో సర్ తో తేలిన వివరాలు
- 2,64,73,616 మంది వివరాలు డిజిటలైజ్..
- మొత్తం ఓటర్లలో ఇది 78.26 శాతం మాత్రమే
- భువనగిరి జిల్లాలో అత్యధికంగా 94.31 శాతం
- అతితక్కువ మంది ఓటర్లతో హైదరాబాద్ లాస్ట్
- ఏకంగా 20 లక్షల ఓట్లు ఏఎస్‌డీ జాబితాలో
- 17న ముసాయిదా ఓటరు జాబితా
- పేరు లేకపోతే మళ్లీ చేర్చుకునే అవకాశం

తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఓట్లు గల్లంతు కానున్నాయి. ఏకంగా దాదాపు 73 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోనున్నాయి. వీరిలో..



ప్రస్తుతం ఓటరు జాబితాలో పేరుండి.. చనిపోయినవారు, రెండు చోట్ల ఓట్లు ఉన్నవారితోపాటు ఓటు హక్కు కోసం ఎన్యూమరేషన ఫారాలు సమర్పించని వారు కూడా ఉన్నారు.

3లో

## అవినీతి నియంత్రణలో తెలంగాణ భేష్!




### దూకుడుగా వ్యవహరిస్తున్న అక్కడ ఏసీబీ

- వందల కోట్ల అవినీతి అధికారులు టార్గెట్
- ఏపీలో మాత్రం అందుకు విరుద్ధం
- కిందిస్థాయి సిబ్బందిపైనే ప్రతాపం
- వలకు చిక్కని పెద్ద చేపలు

రెండు తెలుగు రాష్ట్రాల విషయంలో ఒక ఆసక్తికర చర్చ జరుగుతోంది. అవినీతి నిరోధక శాఖ పనితీరు ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. గత కొంతకాలంగా తెలంగాణలో ఏసీబీ దాడులు విస్తృతంగా కొనసాగాయి. పక్కా ప్రణాళికతో... గ్రౌండ్ వర్క్ చేసి మరి వందల కోట్ల అక్రమార్జనకు పాల్పడిన అవినీతి అధికారుల భరతం పట్టారు తెలంగాణ ఏసీబీ అధికారులు.

**క్రైమ్ మిర్రర్, జనరల్ డెస్క్**

రాబోయే రోజుల్లో మరింత దూకుడుగా వ్యవహరించి.. అవసరం అనుకుంటే సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను సైతం వదిలిపెట్టేది లేదన్న బలమైన సంకేతాలు పంపుతున్నారు. కానీ ఏపీలో మాత్రం ఆ స్థాయిలో ప్రయత్నాలు జరగడం లేదు. ఏసీబీ నుంచి భారీ రైడింగ్ లు జరగడం లేదు. దీనిపైన ఇప్పుడు చర్చ నడుస్తోంది.

చిన్నచిన్న ట్రాప్ లకే పరిమితం...

ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం ఏసీబీ దాడులు పరిస్థితి చూస్తే మాత్రం.. చిన్నచిన్న ట్రాప్ లకే పరిమితం అవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి చంద్రబాబు

- మిగతా 2వ పేజీలో

## టిడిపిలోకి దేవినేని అవినాష్?



వైసీపీలో ప్రాధాన్యం లేకపోవడంతో తెలుగుదేశం వైపు చూపు

కేసులు కొట్టివేస్తే పార్టీలో చేరుతానని లోకేష్ కు రాయబారం

సీనియర్లతో చంద్రబాబుపై ఒత్తిడి

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. టిడిపి నుంచి ద్వితీయ శ్రేణి నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.. కూటమి ఎమ్మెల్యేలతో విభేదాలతో కొంతమంది నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇటువంటి తరుణంలో టిడిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నాయకుల పై

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణ బిజెపిలో 'ధర్మపురి' అలజడి!

ఢిల్లీలో ఆత్మీయ సమావేశానికి దూరం

బండి సంజయ్‌తో విభేదాలు కారణం

మిగిలిన నేతలంతా హాజరైనా.. ముఖం చాటేసిన నిజామాబాద్ ఎంపీ



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ బిజెపిలో విభేదాలు సమసి పోలేదా? ఇంకా నేతల మధ్య విభేదాలు అలానే ఉన్నాయా? ముఖ్యంగా బండి సంజయ్ తో ధర్మపురి అరవింద్ విభేదిస్తున్నారా? అందుకే మొన్నటి బండి నివాసంలో జరిగిన విందు సమావేశానికి అరవింద్ రాలేదా? తెలంగాణ పొలిటికల్ వర్గాల్లో ఇప్పుడు ఇదే చర్చ. బండి సంజయ్ నాయకత్వాన్ని అరవింద్ విభేదిస్తున్నందునే గైర్హాజరైనట్లు పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది.

## తెలంగాణలో నీళ్ల రాజకీయం!



2లో

- 18న గోదావరి నది యాజమాన్య బోర్డు సమావేశం
- కొత్త అజెండాతో ఆంధ్రప్రదేశ్
- తప్పు పడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు
- గత పదేళ్ల ఏపీ వైఖరి అదేనంటున్న కాంగ్రెస్ సర్కార్

## కొలంబియాను కుదిపేసిన భారీ భూకంపం..

### 69 మంది మృతి

- పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో భారీ భూకంపం
- ప్రకృతి విలయానికి 69 మందికి పైగా మృతి
- వేలాది భవనాలు నేలమట్టం, ఆరు విమానాశ్రయాలు మూసివేత
- బాధితులను ఆదుకుంటామని కొలంబియా అధ్యక్షుడి హామీ
- శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు ముమ్మరం

2లో

## ఝార్ఖండ్‌లో టెన్షన్..

- బారికేడ్లు బద్దలుకొట్టిన విద్యార్థులు..
- వాటర్ కేనన్ల ప్రయోగం
- ఝార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తం
- బారికేడ్లు దాటి అసెంబ్లీ వైపు విద్యార్థుల మార్చ్
- అడ్డుకునేందుకు వాటర్ కేనన్లు ప్రయోగించిన పోలీసులు
- పేపర్ లీక్‌లపై సీబీఐ దర్యాప్తు కోరుతున్న విద్యార్థులు
- 13 పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్

# తెలంగాణలో నీళ్ల రాజకీయం!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణలో బిఆర్ఎస్ మళ్లీ నీళ్ల రాజకీయం మొదలుపెట్టింది. ఆగస్టు 18న గోదావరి నది యాజమాన్య బోర్డ్ సమావేశం జరుగుతుండడంతో.. దానిని ఆసరాగా తీసుకొని రాజకీయ రగడ మొదలుపెట్టింది భారత రాష్ట్ర సమితి. ఆ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ కు లేఖ రాయడం కలకలం రేపింది. ఏపీఈఆర్ యాక్ట్ 2014 లోని సెక్షన్ 85 కింద జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సి డబ్ల్యూ సి, జల శక్తి మంత్రిత్వ శాఖలు ఇదివరకే అన్ని రకాల సాంకేతిక, జలవనరుల విశ్లేషణల తరువాత సీతారామ, కాళేశ్వరం, సమ్మక్క సాగర్ వంటి ప్రాజెక్టులకు ఇచ్చిన అనుమతులను మళ్లీ సమీక్షించేలా ఏపీ ప్రభుత్వం అజెండాలో అంశాలను చేర్చిందని.. ఇది తెలంగాణ నీటి హక్కులను హరించడమేనని హరీష్ రావు ఆరోపిస్తున్నారు.

**ఉత్తమ్ కుమార్ కౌంటర్..**

హరీష్ రావు ఆరోపణలను తెలంగాణ సర్కార్ తిప్పికొడుతోంది. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులను పరిరక్షించడంలో పూర్తిగా కట్టుబడి ఉందని.. భారత రాష్ట్ర సమితి నేతలు ప్రజలను మభ్యపెట్టడానికి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. బోర్డు సమావేశాల్లో పొరుగు రాష్ట్రమైన ఏపీకి ఇలాంటి అభ్యంతరాలను లేవనెత్తడం కొత్త కాదని.. రాష్ట్ర విభజన జరిగినా తర్వాత ప్రతి సమావేశాల్లోనూ ఇటువంటి అభ్యంతరాలు ఏపీ నుంచి వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గత పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలోను ఇదే జరిగిందని చెప్పుకొచ్చారు. అప్పట్లో కూడా ఇరు రాష్ట్రాల మధ్య చర్చలు జరిగాయని కాంగ్రెస్ గుర్తు చేస్తోంది. అప్పట్లో లేని అన్యాయం.. ఇప్పుడు కొత్తగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకే జరుగుతోందన్నట్టుగా బిఆర్ఎస్ చిత్రీకరిస్తొందని.. ఇది కేవలం రాజకీయ డ్రామాగా తేల్చి చెప్పారు ఉత్తమ్ కుమార్ రెడ్డి.

**వాటిని గుర్తు చేస్తున్న కాంగ్రెస్..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ అభ్యంతరాలను తిప్పికొడుకు సీతారామ ఎత్తిపోతల పథకానికి.. జాతీయస్థాయిలో సెంట్రల్ వాటర్ కమిషన్ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ నుంచి క్లియరెన్స్ సాధించిన విషయాన్ని కూడా గుర్తు చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం. ఏపీ ప్రభుత్వం కాళేశ్వరం, చిన్న కాళేశ్వరం, సమ్మక్క సాగర్, చనక కోరట, మోడీ గుంట వాగు వంటి ఏడు ప్రధాన ప్రాజెక్టులపై అభ్యంతరాలు తెలిపినప్పటికీ.. తెలంగాణ తరుపున గట్టి చట్టపరమైన సాంకేతిక వాదనలు వినిపించి.. తమ ప్రాజెక్టులను కాపాడుకున్న విషయాన్ని గుర్తు చేస్తోంది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం. మరోవైపు భారత రాష్ట్ర సమితి హయాంలోనే రాయలసీమ ఎత్తిపోతల, పోలవరం బనకచర్ల వంటి ప్రాజెక్టుల పనులు వేగంగా ముందుకు సాగిన విషయాన్ని గుర్తు చేస్తూ కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. మొత్తానికైతే తెలంగాణలో మళ్లీ నీళ్ల రాజకీయం మొదలైనట్టు.

## కొలంబియాను కుదిపేసిన
# భారీ భూకంపం..



పశ్చిమ కొలంబియాలో సోమవారం సంభవించిన భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో నమోదైన ఈ భూప్రకంపనల కారణంగా 69 మందికి పైగా మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. అనేక భవనాలు పేకమేడల్లా కూలిపోవడంతో శిథిలాల కింద ఇంకా చాలామంది చిక్కుకుని ఉండవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం చోకో ప్రాంతంలోని శాన్ జోస్ డెల్ పల్మార్ పట్టణానికి సమీపంలో, భూమికి సుమారు 107 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. భూకంప తీవ్రతకు పెరీరా, కాలి, క్విబ్డో, మనీజల్స్ వంటి నగరాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్క పెరీరా నగరంలోనే 18 మంది మరణించినట్లు ఆ నగర మేయర్ మౌరిసియో సలాజర్ తెలిపారు. మనీజల్స్‌లోని చారిత్రక నియో-గోతిక్ కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. భూకంపం ప్రభావం పొరుగు దేశమైన ఈక్వెడార్‌లో కూడా కనిపించింది. భూకంపం కారణంగా పశ్చిమ కొలంబియాలోని పెరీరా, మనీజల్స్, క్విబ్డో సహా ఆరు విమానాశ్రయాలు దెబ్బతిన్నాయి. దీంతో అధికారులు విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశారు. అనేక ప్రాంతాల్లో విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు స్తంభించాయి. రాజధాని బొగోటాలోని ప్రజలు ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు.

**రంగంలోకి దిగిన ప్రభుత్వం**

కొలంబియా నూతన అధ్యక్షుడు అబెర్లార్డో డి లా ఎస్ప్రియెల్లా వెంటనే సహాయక చర్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు ప్రకటించారు. జాతీయ విపత్తు నిర్వహణ విభాగంలో యూనిఫైడ్ కమాండ్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి, నష్టాన్ని అంచనా వేయాలని, బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. తాను స్వయంగా భూకంప ప్రభావిత ప్రాంతమైన పెరీరాలో పర్యటించి, ప్రభుత్వ సహాయక చర్యలను సమీక్షిస్తానని ఎక్స్ వేదికగా తెలిపారు. "ఈ కష్టకాలంలో ఉన్న కొలంబియా ప్రజలకు నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఒంటరి కాదు. ప్రభుత్వం మీకు అండగా ఉంది. ప్రభావిత ప్రాంతాల పునర్నిర్మాణానికి అవసరమైన ప్రతి చర్యా తీసుకుంటాం" అని అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. కొలంబియాలో సాధారణంగా చిన్నపాటి భూప్రకంపనలు సంభవిస్తున్నప్పటికీ, 6.0 కంటే ఎక్కువ తీవ్రతతో భూకంపాలు రావడం అరుదు.

# ఝార్ఖండ్‌లో టెన్షన్..

ఉద్యోగ నియామక పరీక్షల్లో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఝార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తంగా మారింది. రాంచీలో అసెంబ్లీ వైపు వెళ్లేందుకు విద్యార్థులు బారికేడ్లను దాటడంతో పోలీసులు వాటర్ కేనన్లు ప్రయోగించారు. అయినా కొందరు విద్యార్థులు నృత్యాలు చేస్తూ ముందుకు కదలడం వీడియోల్లో కనిపించింది. నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్‌లతో తమ భవిష్యత్తు దెబ్బతింటోందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ సోమవారం వేలాది మంది రాంచీకి తరలివచ్చారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రైళ్లు, బస్సులు, ఇతర వాహనాల్లో రాజధానికి చేరుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి బయలుదేరే ముందు విద్యార్థి నేత దేవేంద్ర మహతో కీలక సూచన చేశారు. పోలీసులు అడ్డుకున్నప్పుడు వారితో వాగ్వాదానికి దిగొద్దని కోరారు. క్రమశిక్షణతో మరో మార్గం ద్వారా అసెంబ్లీకి చేరేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల మార్చ్ నేపథ్యంలో రాంచీలో పోలీసులు భారీగా మోహరించారు. ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. జిల్లా సరిహద్దులు, ప్రధాన రహదారులు, హైవేలపై బస్సులు, ప్రైవేటు వాహనాలను తనిఖీ చేశారు. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు. రాంచీలో చాలా పాఠశాలలకు



సోమవారం సెలవు ప్రకటించారు.

**16 రోజులుగా ఆందోళన**

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఝార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నిర్వహించిన నియామక పరీక్షల్లో పేపర్ లీక్‌లు, అక్రమాలు జరిగాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. 13 పరీక్షలను రద్దు చేసి సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంతో ఇప్పటికే ఆరు దఫాలుగా చర్చలు జరిగినా పరిష్కారం కాలేదు. తమ డిమాండ్లలో 98 శాతం అంగీకరించామని ప్రభుత్వం చెబుతోంది. అయితే 13 పరీక్షల్లో కేవలం మూడింటినే రద్దు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని విద్యార్థులు అంటున్నారు. ఆందోళనలో భాగంగా ఆరుగురు విద్యార్థులు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

## తెలంగాణ బిజెపిలో
# 'ధర్మపురి' అలజడి!



(మొదటి పేజీ తరువాయి)

**ఆత్మీయ విందు సమావేశం..**

ఢిల్లీ వేదికగా కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసంలో తెలంగాణ బిజెపి ఎంపీలు, సీనియర్ నేతల మధ్య విందు సమావేశం జరిగింది. పార్టీ అంతర్గత విభేదాలను పక్కనపెట్టి.. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో సంస్థాగతంగా కమల దళాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆత్మీయ కలక జరిగింది. ఈ సమావేశానికి బిజెపి ఎంపీలంతా హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ సైతం హాజరయ్యారు. బండి సంజయ్ తో తీవ్ర విభేదాలు ఉన్న ఈటెల రాజేందర్ కూడా హాజరయ్యారు. బండి సంజయ్ తో ఆత్మీయంగా కలిసి భోజనం చేశారు. టిడిపి శ్రేణుల్లో ఇది జోష్ నింపింది.

**అందరు నేతలు హాజరు..**

ఢిల్లీలో జరిగిన ఇంతటి ప్రాధాన్యత సమావేశానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గైర్హాజరయ్యారు. తెలంగాణ రాజకీయాలతో పాటు మీడియా వర్గాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. రాష్ట్రంలోని మిగిలిన కీలక ఎంపీలు బండి సంజయ్ ఇంట్లో జరిగిన విందు సమావేశానికి హాజరుకాగా.. కేవలం అరవింద్ మాత్రం దూరం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీలో ఇంకా నేతల మధ్య గ్యాప్ ఉన్నట్లు స్పష్టం అవుతుంది. బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడే కొన్ని అంశాల విషయంలో ధర్మపురి అరవింద్ అతనితో విభేదించే వారట. కొన్నిసార్లు మీడియా ముందుకు వచ్చి వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఢిల్లీలో మిగిలిన నేతలంతా ఐక్యతను చాటేందుకు బండి సంజయ్ ఇంట్లో భేటీకి వెళ్లారు.. అరవింద్ మాత్రం అందుబాటులోకి రాకపోవడం వెనుక ఇంకా విభేదాలు కొనసాగుతున్నాయని అర్థమవుతోంది.

**ముందస్తు కార్యక్రమాలవల్లట..**

మరోవైపు ధర్మపురి అరవింద్ ఈ భేటీకి గైరహాజరవ్వడం వెనుక రకరకాల ప్రచారం జరుగుతోంది. ముందస్తు కార్యక్రమాల వల్లే ఆయన ఈ భేటీకి హాజరు కాలేకపోయారని.. ఇందులో ఏ రాజకీయము లేదని ఆయన అనుచరులు తేల్చి చెబుతున్నారు. గతంలో ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో ఎంపీలు అంతా కలిసి గ్రూప్ ఫోటోకు దిగిన సంగతి తెలిసిందే. ఆ ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ టుగెదర్ నెస్ అని క్యాప్షన్ ఇచ్చారు ధర్మపురి అరవింద్. అయితే తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన ఈ సమావేశానికి మాత్రం ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. సోషల్ మీడియాలో సైతం స్కిప్ అని వేశారు. బండి సంజయ్ ఈటెల రాజేందర్ తో తన విభేదాలు ముగించుకున్నారు కానీ.. ధర్మపురి అరవింద్ తో మాత్రం అలానే కొనసాగించేలా ఉన్నట్టు ఉన్నారు. మరి వీరి విషయంలో బిజెపి హై కమాండ్ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## అవినీతి నియంత్రణలో
# తెలంగాణ భేష్!

పాలనా వ్యవస్థలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తారు. అవినీతి అక్రమాలపై పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటారని అంతా భావిస్తారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. తెలంగాణతో పోల్చుకుంటే భారీ అవినీతి దాడులు, తనిఖీలు కనిపించకపోవడం మాత్రం ఆశ్చర్యం వేస్తోంది.

**అవినీతి పెరుగుదల..**

ఏపీలో అవినీతి బాగా పెరిగిపోయిందన్న విమర్శ ఉంది. గత ప్రభుత్వ వాసనలు పోలేదు. ప్రభుత్వం మారిన తర్వాత మొదట వ్యవస్థలను సమూలంగా సమీక్షించడం, ఆధారాల సేకరణ, సాంకేతిక నిఘాను బలోపేతం చేసుకోవడం వంటి వాటిపై దృష్టి పెడతారు. పెద్ద స్థాయి అధికారులపై చేతులు వేయాలంటే బలమైన ప్రాథమిక ఆధారాలు, కోర్టులో నిలబడే చట్టబద్ధమైన సాక్ష్యాలు చాలా అవసరం. కానీ ఏపీలో అటువంటి ఆపరేషన్ లేవి కనిపించడం లేదు. దీంతో అవినీతి విపరీతంగా పెరుగుతోందని ఓటమి పార్టీ ఎమ్మెల్యేలే వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది.

**ప్రజల డిమాండ్ అదే..**

తెలంగాణ మాదిరిగానే ఏపీలోనూ ఉన్నత స్థాయిలో ఉన్న అవినీతి పై ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు. కేవలం చిన్న స్థాయి ఉద్యోగులను మాత్రమే కాదు.. వందల కోట్ల ఆశిస్తున్న అధికారులపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వేలకోట్ల అక్రమాలకు పాల్పడుతున్న అవినీతి తిమింగలాల ఉచ్చు బిగించినప్పుడే ప్రజలకు పాలనపై నమ్మకం కుదురుతుంది. ప్రజాధనాన్ని పక్కదో పట్టించిన బడా అధికారుల జాబితాను తయారుచేసి.. పక్కా ప్రణాళికతో ఏసీబీని రంగంలోకి దించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వినిపిస్తోంది. ఈ విషయంలో ఏపీ కంటే తెలంగాణ ఏసీబీ దూకుడుగా ఉంది.



# టిడిపిలోకి దేవినేని అవినాష్?

దృష్టి పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. ఈ తరుణంలో వైసీపీ యువనేత దేవినేని అవినాష్ టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికీ ఆయన టిడిపిలోని సీనియర్ల ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం. తన తండ్రి దేవినేని నెహ్రూ తో స్నేహం ఉన్న టిడిపి నేతల ద్వారా చంద్రబాబుతో పాటు లోకేష్ ను ఒప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

**టికెట్ నిరాకరణ...:** దేవినేని అవినాష్ టిడిపి చూపు వెనుక జగన్మోహన్ రెడ్డి కారణం అని తెలుస్తోంది. విజయవాడ తూర్పు నియోజకవర్గం టికెట్ విషయంలో అవినాష్ కు మొండిచేయి తప్పదు అనే ప్రచారం సాగుతోంది. అక్కడ బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలని జగన్ భావిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో అవినాష్ కోసం చాలా రకాల ప్రయత్నాలు చేశారు. చివరి నిమిషంలో పార్టీలో చేరి ఎంపీ అభ్యర్థిగా మారిన కేసినేని నాని సైతం తూర్పు నియోజకవర్గం పైనే దృష్టి పెట్టారు. అయినా సరే అవినాష్ నెగ్గుకు రాలేకపోయారు. ఆ నియోజకవర్గంలో అవినాష్ పట్ల పెద్దగా సానుకూలత లేదు. అందుకే మార్పు చేస్తారని ప్రచారం సాగుతోంది. అయితే జగన్మోహన్ రెడ్డి కోసం ఇంతలా పరితపిస్తే తనను పక్కన పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్న ఆవేదన అవినాష్ లో ఉంది. అందుకే ఆయన పార్టీ మారేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది.

**కృష్ణా రాజకీయాల్లో ముద్ర..:** విజయవాడ రాజకీయాల్లో దేవినేని కుటుంబాన్ని ప్రత్యేక స్థానం. అవినాష్ తండ్రి దేవినేని నెహ్రూ రాజకీయాల్లో రాణించారు. కానీ ఆ వారసత్వాన్ని తీసుకున్న అవినాష్ తప్పుడు నిర్ణయాలతో అవకాశాలు చేజారాయి. అయితే దేవినేని నెహ్రూ మాత్రం ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కంకిపాడు నుంచి నాలుగు సార్లు, విజయవాడ తూర్పు నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీలో కొనసాగారు. 1994 నుంచి 1996 వరకు మంత్రిగా పనిచేశారు. అటు తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తరఫున టిడిపి నేత గద్దె రామ్మోహన్ రావు పై పోటీ చేసి గెలిచారు. కానీ మంత్రి పదవి దక్కలేదు. 2014లో కాంగ్రెస్ పార్టీ తరపున కుమారుడు దేవినేని అవినాష్ తో పోటీ చేయించారు. ఎన్నికల ఫలితాలు తర్వాత కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీలో చేరారు.

**ఎంతగానో ప్రాధాన్యం:** తెలుగుదేశం పార్టీలో చేరిన దేవినేని అవినాష్ ఎంతగానో ప్రాధాన్యమిచ్చారు చంద్రబాబు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడిగా ఛాన్స్ కల్పించారు. ఇంతలోనే నెహ్రూ అనారోగ్యంతో మృతి చెందడంతో అవినాష్కు అండగా నిలిచారు. అలా 2019 ఎన్నికల్లో గుడివాడ టిక్కెట్ ఇచ్చారు కొడాలి నాని పై పోటీ చేసేందుకు. ఆ ఎన్నికల్లో ఓడిపోవడంతో కొద్ది రోజులకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఫిరాయించారు. చంద్రబాబుతో పాటు లోకేష్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకున్నారు. అయితే ఇప్పుడు తనపై నమోదైన కేసుల నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ తన భార్య ద్వారా లోకేష్ ను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. కేసులు కొట్టేస్తే తిరిగి టిడిపిలో చేరేందుకు సిద్ధం అని సీనియర్ల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# 73 లక్షల ఓట్లు ఔట్



ఈ ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించకపోతే వారి ఓట్లు జాబితా నుంచి పోయే అవకాశం ఉంది. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) ముగియడంతో.. ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) సోమవారం వివరాలు వెల్లడించారు. ఈ వివరాలన ప్రకారం.. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. వాటి డిజిటలైజేషన ప్రక్రియ 78.26 (2,64,73,616 మంది ) శాతమే పూర్తయింది. మిగిలిన 73,52,832 మంది ఓటర్లకు సంబంధించిన వివరాలను నమోదు చేయలేదు. వీరిని ఏఎస్డీ (అబ్సెంట్, షిఫ్ట్, డెత) జాబితాలో చేర్చారు. అంటే, చనిపోయిన వారు, రెండుచోట్ల ఓట్లు ఉన్నవారు, ఎన్యూమరేషన ఫారాలు తీసుకోనివారు ఉన్నారు. ఒక్క హైదరాబాద్ జిల్లా పరిధిలోనే దాదాపు 20 లక్షల మంది ఈ జాబితాలో ఉండడం గమనార్హం. జిల్లా పరిధిలో 27.89 లక్షల (58.89 శాతం) ఓటర్ల వివరాలు డిజిటలైజ్ చేశారు. 19.46 లక్షల (41.11 శాతం) ఏఎస్డీ జాబితాలో చేర్చారు. ఎన్యూమరేషన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో యాదాద్రి భువనగిరి అగ్రస్థానంలో ఉంటే, హైదరాబాద్ చివర్లో ఉంది. భువనగిరిలో 4,59,943 మంది ఓటర్లకు గాను 4,33,773 ఫారాల (94.31 శాతం) డిజిటలైజేషన పూర్తయింది. ఆ తర్వాతి స్థానాల్లో జనగాం 91.68 శాతం, మెదక్ 90.53 శాతం, సూర్యాపేట 90.45 శాతం, మహబూబాబాద్ 90.11 శాతం ఉన్నాయి. అతి తక్కువ సంఖ్యలో డిజిటలైజేషన పూర్తయిన జిల్లాగా హైదరాబాద్‌లో చివరిస్థానంలో నిలిచింది. ఇక్కడ 47,36,669 మంది ఓటర్లు ఉండగా, 27,89,214 ఫారాల (58.89 శాతం) డిజిటలైజేషన మాత్రమే పూర్తయింది. అంతకంటే కొంచెం మెరుగ్గా... మేడ్చల్ మల్కాజిగిరిలో 63.97 శాతం, రంగారెడ్డి జిల్లాలో 65.16 శాతం డిజిటలైజేషన చేపట్టారు.

**ఓటు పోయిన వారికి మరో చాన్స్**

ఈనెల 17వ తేదీన ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఏఎస్డీ జాబితాలో ఉన్నవారికి నోటీసులు ఇస్తారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదానిని వీరు సమర్పించాల్సి ఉంటుంది. దానిని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన అధికారి (ఈఆర్ఓ) పరిశీలించి ఆమోదిస్తారు. ఆ తర్వాతే తుది ఓటర్ జాబితాలో పేరుంటుంది. అయితే, ఫారాలను ఇవ్వకుంటే.. తమ ఓటు కోల్పోయినట్లేనా? అనే ఆందోళన పలువురిలో వ్యక్తమవుతోంది. అయితే, ఎన్యూమరేషన్ ఫారం సమర్పించకుంటే.. ఓటు హక్కును శాశ్వతంగా కోల్పోయినట్లు కాదు. ముసాయిదా జాబితాలో పేరు లేకపోయినా భయపడాల్సిన పనిలేదు. ఈనెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించిన తర్వాత, అభ్యంతరాలను స్వీకరించి ఫారం-6, అవసరమైన డిక్లరేషన్ ద్వారా వారి పేరును చేర్చుకునే అవకాశం కల్పించారు. ఉదాహరణకు, ప్రస్తుత ఓటరు జాబితాలో పేరు ఉంది. కానీ, సర్ ప్రక్రియలో ఎటువంటి సమాచారం అందలేదు. అప్పుడు.. ఆ ఓటరు నిజంగా అదే చిరునామాలో నివసిస్తున్నారా? ఓటరు జీవించి ఉన్నారా? మరోచోటికి శాశ్వతంగా వెళ్లిపోయారా? అనే అంశాలను పరిశీలిస్తారు. ఫారం ఇవ్వలేదనే కారణంతో అర్హుడైన ఓటరును ఎలాంటి విచారణ లేకుండా, అభ్యంతరాలను స్వీకరించకుండా తొలగించడం అనేది ఉండదని ఎన్నికల అధికారులు చెబుతున్నారు.

**ఇప్పుడేం చేయాలి!?**

ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత ప్రతి ఓటరు తన పేరు ఉందా? లేదా? అనేది తప్పనిసరిగా పరిశీలించుకోవాలి. ఇందుకు ఈ-పోర్టల్, ఎన్నికల కమిషన మొబైల్ యాప్‌లో చూసుకోవచ్చు. పేరు లేకపోయినా.. వివరాల్లో తప్పులు ఉన్నా.. ఎన్నికల అధికారులకు అభ్యంతరాలు దాఖలు చేసుకోవచ్చు. కొత్త ఓటర్లు కూడా నిబంధనల ప్రకారం ఫారం-6 ద్వారా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు. జాబితాలో పేరు లేకపోతే నిర్ణీత గడువులో అభ్యంతరాలను సంబంధిత ఈఆర్‌వో, ఏఈఆర్‌వోకు అందజేయాలి. అలాగే, దరఖాస్తు, అవసరమైన ఆధారాలు సమర్పించాలి. ఆ తర్వాత, ఇలా వచ్చిన దరఖాస్తులన్నిటినీ పరిశీలించి, ఓటరు జాబితాను సవరిస్తారు. ఎన్నికల సంఘం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం.. ఈనెల 17వ తేదీ నుంచే క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణను ప్రారంభిస్తారు. సెప్టెంబరు 30 వరకు దీనిని చేపడతారు. వాటి పరిష్కారాన్ని అక్టోబరు 15వ తేదీలోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత అక్టోబరు 19 వరకు తుది ఓటరు జాబితాను వెల్లడించనున్నారు.

# కవిత బిసి వ్యూహం!



దండయాత్ర వంటివి కెసిఆర్ ఆలోచనలకు దగ్గరగా ఉండేవే. గతంలో కెసిఆర్ ఇమేజ్ ను, భారత రాష్ట్ర సమితి పరిధిని విస్తరించడంలో కెసిఆర్ ఇటువంటి ఆలోచనలు, ఆచరణలో పెట్టి సఫలం చేశారు. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ రక్షణ సేన ఇమేజ్ కోసం భారీ కార్ల ప్రదర్శనకు దిగారు కవిత. బీసీ బిల్లు సాధన కోసం 1000 కార్లతో ఢిల్లీకి చలో ర్యాలీ నిర్వహించనున్నట్లు కవిత ప్రకటించారు. ఇది పక్కాగా కేసీఆర్ మార్క్ మాస్ పొలిటికల్ వ్యూహం.

**బీసీల జనాభా అధికం..**

తెలంగాణలో బీసీలను తన వైపు తిప్పుకోవడమే లక్ష్యంగా కవిత పావులు కదుపుతున్నారు. తెలంగాణ సమాజంలో బీసీల జనాభా సగానికి పైగా ఉంటుంది. అందుకే వారిపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు కవిత. తన కొత్త పార్టీకి బలమైన ఓటు బ్యాంకును నిర్మించుకోవాలన్నది ఆమె ఆలోచన. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో గా ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఆమె ఈ శంఖారావాన్ని పూరించారు. సామాజిక న్యాయ సంకల్ప సభగా నామకరణం చేశారు. కేవలం విజ్ఞప్తులకు మాత్రమే పరిమితం కాకుండా.. ఢిల్లీ పీఠాన్ని కదిలించేలా వేయి కార్ల కాన్వాయ్ తో ఆందోళన అని ప్రకటించడం ద్వారా.. బీసీ సామాజిక వర్గాల్లో ఒక రకమైన రాజకీయ చైతన్యాన్ని, తన పట్ల ఆకర్షణను తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

**ఆకట్టుకోవడమే అసలు లక్ష్యం..**

తెలంగాణ రాజకీయాల్లో బీసీ ఓటు బ్యాంకు ఏ రాజకీయ పార్టీకి కూడా స్థిరంగా లేదు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో అయితే బీసీలు అడ్డగోలుగా చీలిపోయారు. అన్ని పార్టీల్లో కూడా ప్రముఖ బీసీ నాయకులు ఉన్నారు. బీసీలను ఒకే వేదిక పైకి తెచ్చి.. వారి ఏకైక ప్రతినిధిగా, ప్రధాన ఛాంపియన్గా రూపాంతరం చెందడం కవితకు అతిపెద్ద సవాల్. గతంలో మారోజు వీరన్న వంటి ఉద్యమకారుల ఆశయాలను గుర్తు చేస్తూ ఆమె బీసీల కోసం పనిచేస్తానని ప్రకటించారు. క్షేత్రస్థాయిలో మాత్రం ఆ విశ్వసనీయత ప్రదర్శించలేకపోయారు. కవిత అనుసరిస్తున్న కేసీఆర్ మార్కు భారీ వ్యూహం మీడియా దృష్టిని, ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు అనేది ఇట్టే అర్థం అవుతుంది. అయితే అది ఓట్ల రూపంలో ఎంతవరకు మారుతుంది అనేది చూడాలి.

## గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ కుమారుడి అనుచరుల వీరంగం

### టోల్ చెల్లించకుండా సిబ్బందిపై దాడికి యత్నం

### పలువురిపై కేసు నమోదు చేసిన పోలీసులు

లక్నో,ఆగస్ట్10 : ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ఎంపీ, గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ కుమారుడు ఉమర్ అహ్మద్ అనుచరులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. నావాబ్‌గంజ్ టోల్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుతో ప్రయాగ్‌రాజ్ పోలీసులు 28 మందిపై కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రోడ్డు ప్రమాదంలో రెండు రోజుల క్రితం మృతి చెందిన సోదరుడి అంత్యక్రియల్లో పాల్గొనడం కోసం ఉమర్ తన అనుచరులతో 28 కార్లలో లఖ్‌నవూ నుంచి ప్రయాగ్‌రాజ్ బయలుదేరాడు. సోమవారం తెల్లవారుజామున 3.50 గంటల ప్రాంతంలో నావాబ్‌గంజ్ టోల్ ప్లాజా వద్ద ఉమర్ అనుచరులు టోల్ ఫీజు చెల్లించుకుండా వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో టోల్ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. టోల్ ఫీజు చెల్లించి అక్కడినుంచి వెళ్లమన్నారు. ఆగ్రహానికి గురైన ఉమర్ అనుచరలు హల్‌చల్ చేశారు. టోల్ సిబ్బందితో తప్పుగా ప్రవర్తించారు. అక్కడినుంచి వెళ్లిపోయే సమయంలో టోల్ బ్యారియర్‌ను ధ్వంసం చేశారు. బూత్ నంబర్ 3 వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. టోల్ ప్లాజా అసిస్టెంట్ మేనేజర్ జైప్రకాశ్ యాదవ్ ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉమర్ అనుచరులు తమను కారుతో తొక్కించి చంపుతామని బెదిరింపులకు దిగినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. భయపడిపోయిన టోల్ సిబ్బంది అక్కడినుంచి పక్కకు వచ్చేశారని తెలిపారు. యాదవ్ ఫిర్యాదు మేరకు పోలీసులు 28 మంది డ్రైవర్లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దేశంలో కొత్త పొలిటికల్ వేవ్!

(మొదటి పేజీ తరువాయి)

ఇతర రాజకీయ పార్టీలు చేస్తున్న ప్రయత్నాలు విఫలం అవుతూనే ఉన్నాయి. అందుకే ఇప్పుడు సరికొత్త రాజకీయ ప్రత్యామ్నాయాలు పుట్టుకొస్తున్నాయి. బీహార్లో తేజస్వి యాదవ్ తో పాటు ఆర్జేడి ని దెబ్బ తీయడానికి ప్రశాంత్ కిషోర్, తమిళనాడులో ద్రవిడ పార్టీలైన డిఎంకె, అన్న డీఎంకే సుదీర్ఘ పాలనతో ఏర్పడిన రాజకీయ సూన్యతను భర్తీ చేసేందుకు దళపతి విజయ్ ముందుకు రావడంతో అక్కడి ప్రజలు ఛాన్స్ ఇచ్చారు. బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీని చెక్ పెట్టి బిజెపికి అవకాశం ఇచ్చారు. అయితే తాజాగా దేశవ్యాప్తంగా నయా జనరేషన్ ఓటర్లను ఆకర్షిస్తున్న జెన్ జీ ఆధారిత ఉద్యమాలు సరికొత్త రాజకీయాలను ఆవిష్కరించేందుకు దోహదపడుతున్నాయి.

**ప్రతి రాష్ట్రంలోనూ కొత్త శక్తి..**

ప్రస్తుతం జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలు తమ సాంప్రదాయ ఓటు బ్యాంకు పై మాత్రమే ఆధారపడుతున్నాయి. అర్బన్ ఓటర్లు, నిరుద్యోగ యువత, నయా జనరేషన్ కోరుకుంటున్న ఆధునిక అంశాలను, పారదర్శకతను వారు అందుకోలేకపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రశాంత్ కిషోర్ లాంటి వ్యూహకర్తలు జన్ సూరజ్ ద్వారా బీహార్లోని ఆర్జెడి, జెడియు కుల రాజకీయాలకు చెక్ పెడుతూ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగారు. దీనివల్ల పాత విపక్షాల ఓటు బ్యాంకు విచ్ఛిన్నమై.. ఆర్జెడి తన ఆధిపత్యాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.

**ప్రస్తుతానికి బిజెపికి లాభం..**

తమిళనాడులో నటుడు విజయ్ రాజకీయ అరంగేట్రం




ద్వారా దశాబ్దాలుగా సాగుతున్న డిఎంకె, అన్నా డీఎంకే ద్విపక్ష ఆధిపత్యానికి తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ద్రవిడ సిద్ధాంత మూస నుంచి బయటపడాలనుకుంటున్న యువత విజయ్ వైపు మొగ్గు చూపారు. సరిగ్గా ఇదే తరహా ప్రయోగం పశ్చిమ బెంగాల్లో బిజెపికి అక్కరకు వచ్చింది. ప్రస్తుతానికైతే దేశవ్యాప్తంగా వస్తున్న ఈ మార్పు భారతీయ జనతా పార్టీకి కొంత ప్రయోజనం చేకూర్చుతోంది. దశాబ్దాలుగా పాతుకుపోయిన ప్రాంతీయ పార్టీల ఓట్లు చీలిపోయి.. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి అడ్వాంటేజ్ అవుతుంది. ప్రతి రాష్ట్రంలోనూ ఒక కొత్త ప్రాంతీయ పార్టీ, జనతా ఉద్యమాల వల్ల పాత విపక్షాలు బలహీనపడుతున్నాయి. అధికారంలో ఉన్న బిజెపి గెలిచేందుకు ఇది సులువవుతోంది. అయితే రానున్న కాలంలో మాత్రం కొత్తగా పుట్టుకొచ్చే పార్టీలు కచ్చితంగా బిజెపిని ఢీ కొడతాయి. ఆ పరిస్థితి వస్తుంది కూడా.

## 14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'

### ఇంటిపై జాతాయ జెండాను ఆవిష్కరించిన రామచంద్రారవు

హైదరాబాద్,ఆగస్ట్10: 'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా దేశభక్తి చాటాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. సోమవారం తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ..14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'ను నిర్వహిస్తున్నామని.. పార్టీలకతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాంచందర్ రావు అన్నారు. అందులో భాగంగానే ఈరోజు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొని యువతతో కలిసి తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసినట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఇళ్లపై జెండాలు ఎగురవేయాలని కోరారు. లాగే ఆగస్టు 14న హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర చాలా పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వెల్లడించారు. ఈ యాత్ర ఏ ఒక్క పార్టీకో, రాజకీయాలకో సంబంధించింది కాదని... భారతదేశ ఐక్యతను, శక్తిని ప్రపంచానికి చాటిచెప్పడానికి, 'వికసిత భారత్' సంకల్పంతో చేపడుతున్న యాత్ర అని చెప్పారు. హైదరాబాద్ ప్రజలందరూ కుల, మత, రాజకీయ విభేదాలను పక్కనబెట్టి, దేశం కోసం ఈ తిరంగా యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

## తాడిపత్రిలో ఉద్రిక్తత..

### ఇరువర్గాల పోటాపోటీ ఆందోళనలు

అనంతపురం,ఆగస్ట్10: డీఎస్సీలో అక్రమాలపై విచారణ జరిపించాలంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ర్యాలీ కార్యక్రమాన్ని తాడిపత్రిలో పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు జెసి ప్రభాకర్ రెడ్డి ఇంటింటి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో ఆయన అనుచరులు వాహనాల్లో పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఇంటి వద్ద మకాం పెట్టారు. ఇరువర్గాల వారు ఎదురుపడితే శాంతిభద్రతలకు భంగం కలుగుతుందని పోలీసులు ఇరువురి కార్యక్రమాలకు అనుమతి నిరాకరించారు. భారీ సంఖ్యలో బలగాలను మోహరింపజేశారు. తాడిపత్రి వైపు వెళుతున్న వాహనాలను తనిఖీ చేసి పంపించారు. ర్యాలీ కార్యక్రమానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరు కావలసి ఉండగా పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. తాడిపత్రిలో 144 సెక్షన్ విధించినట్లు పోలీసులు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రిలో తిరగడానికి అవకాశం లేదని ఆయన మినహాయిస్తే, ఎవరైనా తాడిపత్రిలో కార్యక్రమాలు చేసుకోవచ్చని జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు అనేక దౌర్జన్యాలు దుర్మార్గాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



### మెడికో ప్రియాంక డెడ్‌బాడీకి

# పోస్ట్‌మార్టమ్ పూర్తి

**భౌతిక కాయాన్ని స్వగ్రామం తరలింపు**

**తల్లిదండ్రులను పరామర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి**

**అండగా ఉంటామన్న రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

మెడికో ప్రియాంక మృతదేహానికి గాంధీ దవాఖానలో పోస్టుమార్టం పూర్తయింది. ప్రియాంక అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీలోని రాజమహేంద్రవరంలో ఈనెల 3న దుండగులు మద్యం మత్తులో కారుతో ఢీకొట్టిన ఘటనలో గాయపడిన మెడికో ప్రియాంక ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. బ్రెయిన్‌డెడ్‌తో ఆమె మృతిచెందినట్టు సికింద్రాబాద్‌లోని కిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రియాంక మృతదేహాన్ని ప్రైవేట్ దవాఖాన నుంచి గాంధీ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ తిరిగి వస్తుందనుకున్న ప్రియాంక ఇక ఎప్పటికీ తిరిగిరాదని తెలిసి తల్లిదండ్రులు వెంకటేశ్, చంద్రకళ రోదనలు మిన్నంటాయి. స్వగ్రామం ఎక్లాస్‌పురం గ్రామం శోక సంద్రంలో మునిగిపోయింది. మెడికో విద్యార్థిని ప్రియాంక కేసుపై రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందించారు. రాజమండ్రి ఘటనపై ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా 3 గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. సోమవారం గాంధీ ఆస్పత్రికి చేరుకున్న ఎమ్మెల్యే.. ప్రియాంక కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసులో అలసత్వానికి తావులేదని.. లోతైన విచారణ పూర్తి చేసినట్లు చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరించామని, ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అమ్మాయిని వ్యక్తిత్వ హననం చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని హితవుపలికారు. సోషల్ మీడియాలో వస్తోన్న అపోహలు, తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో.. ప్రియాంక మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి కావడంతో గద్వాల్ జిల్లా అయిజా మండలం ఏక్లాస్‌పూర్‌కు ప్రియాంక డెడ్‌బాడీని కుటుంబసభ్యులు తరలించారు.

# రాంచీలో విద్యార్థుల ఆందోళన

**విద్యార్థుల నిరసనలతో ద్దరిల్లిన రాజధాని**

రాంచీ: ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పేపర్ లీక్ ఉదంతంపై విద్యార్థుల నిరసనలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో విద్యార్థులు అసెంబ్లీ వరకూ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుంచి వేలాదిగా విద్యార్థులురాజధాని రాంచీకి తరలివచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్స్‌పై స్పందించాల్సిందేనంటూ విద్యార్థులు నినదించారు. విద్యార్థులు భారీగా తరలివస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంది. పలు కూడళ్లు, రహదారులపై బారికేడ్లను ఏర్పాటు చేసింది. సున్నిత పరిస్థితులున్న ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేసింది. భారీగా పోలీసులను మోహరించింది. రాంచీలో నేడు ఇప్పటికే స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. రాజధానికి వచ్చే వారి సంఖ్యను వీలైనంతగా పరిమితం చేసేందుకు పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లాలు, రాష్ట్ర రహదారులపై విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. పేపర్ లీక్స్ ఉదంతంపై ఇప్పటివరకూ పలు మార్లు విద్యార్థులు, ప్రభుత్వం మధ్య చర్చలు జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయంపై దృష్టి సారించేందుకు ప్రభుత్వం ఓ ప్రత్యేక ప్యానల్‌ను కూడా ఏర్పాటు చేసింది. అయితే, ప్రభుత్వ చర్యలపై పెదవి విరుస్తున్న విద్యార్థులు గతంలో ప్రకటించినట్టు అసెంబ్లీ వరకూ ర్యాలీ ప్రారంభించారు.

## రేణుకాస్వామి హత్య కేసులో కీలక పరిణామం

**ఏ4 నిందితుడు ప్రదోశ్ అప్రూవర్‌గా మారేందుకు కోర్టులో పిటిషన్**


బెంగళూరు: కర్ణాటకలో సంచలనం సృష్టించిన చిత్రదుర్గ రేణుకాస్వామి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న ప్రదోశ్ అప్రూవర్‌గా మారేందుకు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆ పిటిషన్‌లో నటుడు దర్శన్‌కు వ్యతిరేకంగా పలు తీవ్రమైన ఆరోపణలను పిటిషన్ ద్వారా కోర్టుకు సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను బహిరంగంగా వెల్లడించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు, తాను ఈ కేసులో ఇరుక్కోవడానికి దర్శన్ ఒత్తిడే కారణమని ఆయన ఇటీవల కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో పేర్కొన్నారు.

# ప్రతీకారం: న్యాయ శోధనా? నైతిక బలహీనతా?

**మానవ మనసులో జనించే అనేక అసంఖ్యాక శారీరక, మానసిక భావోద్వేగాలలో అత్యంత శక్తివంతమైనది, అదే సమయంలో సమాజానికి అత్యంత ప్రమాదకరమైనది ప్రతీకారం. ఎవరైనా మనల్ని నమ్మకద్రోహంతో తీవ్రంగా బాధపెట్టినప్పుడు, కుటుంబంలో లేదా సమాజంలో ఘోరమైన అన్యాయం చేసినప్పుడు మన అంతరంగంలో సహజంగానే ఒక నిరసన స్వరంతో పాటు బలమైన కోరిక పుడుతుంది. వాడికి తగిన బుద్ధి చెప్పాలి, నేను అనుభవించిన నరకయాతన అవతలి వ్యక్తి కూడా కచ్చితంగా అనుభవించి తీరాలి అనే ఆక్రోశం మొదలవుతుంది.**

ఈ తీవ్రమైన ఆరాటమే చివరికి సమాజంలో ప్రతీకార రూపంలో బయటపడుతుంది. అయితే ఇక్కడ మన ముందు ఉత్పన్నమయ్యే ప్రాథమిక విశ్లేషణాత్మక ప్రశ్న ఏమిటంటే ప్రతీకారం తీర్చుకోవడం నిజంగా సమాజం ఆమోదించే చట్టబద్ధమైన న్యాయమేనా? లేక అది మన నైతిక, మానసిక బలహీనతకు స్పష్టమైన నిదర్శనమా? ఈ ప్రాథమిక ప్రశ్నకు నిష్పక్షపాతంగా సమాధానం చెప్పడం అంత సులభమైన విషయం కాదు. ఎందుకంటే ఇది మనిషి స్వభావం, సమాజ నిర్మాణం, ప్రాథమిక నైతిక విలువలు అనే మూడు కీలక రంగాంశాలను ప్రత్యక్షంగా తాకుతుంది.

మనిషి ప్రాథమికంగా ఒక సామాజిక ప్రాణి. తనకు లేదా తన కుటుంబ సభ్యులకు జరిగిన తీవ్రమైన అన్యాయాన్ని సరిదిద్దుకోవాలనే తపన అతని సున్నితమైన మనసులో సహజంగానే దాగి ఉంటుంది. ఈ తపనే కొన్నిసార్లు చట్టబద్ధమైన న్యాయ పోరాటంగా రూపాంతరం చెందుతుంది, మరికొన్నిసార్లు వినాశకరమైన ప్రతీకార జ్వాలగా పరిణమిస్తుంది. ఆధునిక మానసిక శాస్త్రవేత్తల పరిశోధనాత్మక విశ్లేషణ ప్రకారం, ప్రతీకారం అనేది మెదడులో న్యాయ సాధన అనే భావనతో ఎంతో లోతుగా ముడిపడి ఉంటుంది. ఎవరైనా మనకు అన్యాయం చేసినప్పుడు, ఆ సాంఘిక అసమతుల్యతను తక్షణమే సరిచేయాలనే తీవ్ర కాంక్ష మానవ మెదడులో బలపడుతుంది. కానీ ఈ కాంక్ష తార్కిక ఆలోచనలతో కాకుండా, తీవ్రమైన కోపం, ద్వేషం వంటి భావోద్వేగాలతో నడిపించబడినప్పుడు అది అత్యంత తీవ్రమైన సామాజిక వినాశనానికి దారితీస్తుంది. ప్రపంచ మానవ చరిత్రలోనూ, ప్రాచీన సాహిత్యంలోనూ ప్రతీకారాన్ని ధర్మబద్ధమైన న్యాయానికి చిహ్నంగా చూపించిన ఉదాహరణలు అనేకంగా లభిస్తాయి. ఉదాహరణకు, మహాభారత కావ్యంలో ద్రౌపది వస్త్రాపహరణానికి ప్రతీకారంగా భీముడు దుశ్శాసనుడి రక్తాన్ని తాగి, ఆమె జుట్టు ముడివేసిన ఘట్టం పాఠకుల మనసులో ఒక రకమైన నైతిక సంతృప్తిని కలిగిస్తుంది. ఎందుకంటే అక్కడ క్రూరమైన అన్యాయానికి గురైన వ్యక్తికి చివరికి ధర్మబద్ధమైన న్యాయం జరిగిందనే తీవ్ర భావన ప్రబలంగా ఏర్పడుతుంది. అలాగే, వర్గ అణచివేతకు గురైన పేద ప్రజలు తిరుగుబాటు చేసినప్పుడు, దోపిడీకి గురైన వర్గాలు తమ ప్రాథమిక మానవ హక్కుల సాధన కోసం వీరోచితంగా పోరాడినప్పుడు, దానిని సమాజం కేవలం ప్రతీకారంగా కాక ధర్మ పోరాటంగా గుర్తిస్తుంది. ఇక్కడ ప్రతీకారం, న్యాయం రెండూ ఒకే రేఖపై ప్రయాణిస్తున్నట్టు కనిపిస్తాయి. అయితే ఈ రెండింటికీ మధ్య ఉన్న సూక్ష్మమైన వ్యత్యాసాన్ని లోతుగా గమనించడం ఎంతో అవసరం. న్యాయం అనేది ఒక వ్యవస్థీకృత రాజ్యాంగ ప్రక్రియ ద్వారా, నిష్పక్షపాతంగా, పక్కా ఆధారాల ప్రాతిపదికన నిర్ణయించబడుతుంది. కానీ ప్రతీకారం అనేది కేవలం స్వార్థపూరిత వ్యక్తిగత భావోద్వేగాల ఆధారంగా, తక్షణ తృప్తి కోసం చేసే చర్య. న్యాయం సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తే, ప్రతీకారం స్వయంగా వ్యక్తి కోపం కోసం మాత్రమే పనిచేస్తుంది. ప్రతీకారం తీర్చుకోవాలనే పిచ్చి ఆరాటం వల్ల ఎంతోమంది తమ అమూల్యమైన జీవితాలను



నాశనం చేసుకున్న ఘటనలు నిత్యం వార్తాపత్రికల్లో చూస్తూనే ఉన్నాం. ఒక చిన్న గొడవ చివరకు తరతరాల ఫ్యాక్షన్ శత్రుత్వంగా మారడం, ఒక చిన్న అవమానానికి ప్రతీకారంగా దారుణ హత్యలు జరగడం వంటి ఘోరాలు సమాజంలో తరచూ జరుగుతుంటాయి. ఇక్కడ ప్రతీకారం న్యాయాన్ని నిలబెట్టదు, సరేకదా మరొక ఘోరమైన అన్యాయాన్ని సృష్టిస్తుంది. కంటికి కన్ను సిద్ధాంతాన్ని గుడ్డిగా అనుసరిస్తే ప్రపంచం మొత్తం గుడ్డిదైపోతుందని పితామహుడు మహాత్మా గాంధీ చెప్పిన అమూల్యమైన మాటలను ఈ సందర్భంగా మనం తప్పక గుర్తుచేసుకోవాలి.

ప్రతీకారం వెనుక ఉన్న అసలైన మానసిక బలహీనత ఏమిటంటే క్షమాపణ కోరే లేదా క్షమించే ధైర్యం లేకపోవడం, తనకు జరిగిన నష్టాన్ని అధిగమించే నైతిక శక్తి లేకపోవడం. కోపాన్ని అదుపు చేసుకోలేని బలహీనుడు, తన బాధను మర్చిపోవడానికి ప్రతీకారాన్నే ప్రధాన మార్గంగా ఎంచుకుంటాడు. కానీ ఇది తాత్కాలిక క్షణిక ఆనందాన్ని మాత్రమే ఇస్తుంది తప్ప శాశ్వత ప్రశాంతతను ఇవ్వలేదు. చట్టబద్ధమైన సమాజంలో ప్రతీకారేచ్ఛకు ఏమాత్రం తావు ఉండకూడదు. పౌరులు తమ వ్యక్తిగత వివాదాలను, కక్షలను సమాజంలోకి విస్తరించకుండా నియంత్రించడమే చట్టం యొక్క ప్రాథమిక బాధ్యత. కోర్టులు అందించే ఆలస్యమైన న్యాయం కొన్నిసార్లు ప్రజలలో అసహనాన్ని నింపి, స్వయంకృత ప్రతీకారానికి పురికొల్పుతుంది. అయితే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం వల్ల శాంతిభద్రతల వ్యవస్థ క్షీణిస్తుంది. ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ సమర్థవంతంగా, వేగంగా పనిచేసినప్పుడే ప్రజల్లో వ్యవస్థపై నమ్మకం పెరిగి, వ్యక్తిగత ప్రతీకార ఆలోచనలు నశిస్తాయి. ఆధునిక నాగరిక సమాజంలో చట్టబద్ధమైన న్యాయ వ్యవస్థకు మనం పెద్దపీట వేశాము. ఎవరైనా అక్రమానికి పాల్పడితే శిక్షించే బాధ్యతను సమర్థవంతమైన న్యాయస్థానాలకు అప్పగించడం మానవ నాగరికత సాధించిన అతిపెద్ద విజయం. వ్యక్తిగత ప్రతీకారం కసి, ద్వేషాలతో నిండి ఉంటే, న్యాయస్థానం శాస్త్రీయ సాక్ష్యాధారాల ఆధారంగా చట్టబద్ధమైన నిర్ణయం తీసుకుంటుంది. చివరగా, ప్రతీకారం తీర్చుకోవడం కంటే అవతలి వారిని క్షమించడం ఎంతో శ్రేష్ఠమైనది, కష్టమైనది. క్షమ అనేది గొప్ప మానసిక పరిపక్వతకు నిదర్శనం. ప్రతీకారం బలహీనుల తాత్కాలిక ఆయుధమైతే, క్షమ ధైర్యవంతుల శాశ్వత లక్షణం. కాబట్టి ప్రతీకారం ఎప్పుడూ నిజమైన న్యాయం కాజాలదు. అది మన అంతరంగంలో ఉన్న అశాంతికి ప్రతిబింబం మాత్రమే. నిలకడైన వివేకం, ఓర్పుతో కూడిన చట్టబద్ధమైన మార్గంలోనే అసలైన న్యాయ సాధన సాధ్యమవుతుంది. అంతేకాకుండా, సామాజిక పరివర్తన సాధించాలంటే మానవీయ విలువల ప్రాధాన్యతను ప్రచారంలో ఉంచడం, తరాల మధ్య నైతిక జ్ఞానాన్ని పెంపొందించడం అత్యంత ఆవశ్యకం.




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


పరీక్ష ఏదైనా లీకులు సర్వ సాధారణం అవుతున్నాయి. పరీక్షలు రాసిన విద్యార్థులు నష్టపోతున్నారు. ఏడాదంతా కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటోంది. కొందరు దగుల్బాజీలు కాసులకు కక్కుర్తి పడడంతో ఉజ్వల జీవితాన్ని విద్యార్థులు కోల్పోతున్నారు. మొన్నటి వరకు నీట్ గొడవ ముగిసిం దనుకుంటే.. ఇప్పుడు జార్ఖండ గొడవ మొదలయ్యింది. ఇక్కడ ఉన్నది ఇండియా కూటమి ప్రభుత్వమే. సిఎం హేమంత్ సోరేన్ ప్రభుత్వం కూడా ఇందుకు బాధ్యత వహించాలి. అలాగే రాహుల్ కూడా దీనిపై సమాధానం చెప్పాలి. కేంద్రంలో రాష్ట్ర సిఐడి నమోదు చేసిన కేసు ఆధారంగా గత వారం ఇది ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, హేమంత్ సోరెన్ నేతృత్వంలోని జార్ఖండ్ ప్రభుత్వం నియామకాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిఐడి, ఇడి దర్యాప్తులకు అంగీకరించింది. విద్యార్థులతో జరిగిన సమావేశం అనంతరం మంత్రి సుదివ్య కుమార్ సోను ప్రధాన డిమాండ్ అయిన సిబిఐ దర్యాప్తును ప్రభుత్వం అంగీకరించలేదని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. తమ డిమాండ్ల లో 98 శాతం నెరవేర్చామని ప్రభుత్వం చెప్పడం వాస్తవానికి విరుద్ధమని వారు ఆరోపించారు. 13 పరీక్షలను రద్దు చేయాలని తాము డిమాండ్ చేయగా, ప్రభుత్వం కేవలం మూడు పరీక్షలను మాత్రమే రద్దు చేసిందని ఓ విద్యార్థి నాయకుడు పేర్కొన్నారు. అవకతవకలపై కేవలం సిఐడి దర్యాప్తుపైనే ఆధారపడటాన్ని కూడా విద్యార్థి నాయకులు విమర్శించారు. గతంలో సిఐడిపై పలు విషయాల్లో

# జార్ఖండ్ ఆందోళనపై దృష్టి సారించాలి !

హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని అంటున్న రాహుల్ ముందు జార్ఖం÷-డ్ వెళ్లి అక్కడి విద్యార్థులకు సమాధానం చెబితే బాగుండేది. పరీక్షలు ఏవైనా, ఎక్కడ లీకైనా పాలకులు బాధ్యత వహించాల్సిందే. కేంద్రంలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనీమా చేసిన తరవాత, పరీక్షల సంస్కరణలకు ఎన్‌డిఎ సర్కార్ నడుం బిగించింది. నందన్ నీలేకన్ నేతృత్వంలో నిపుణుల కమిటీని వేసింది. లీకేజ్ వీరులపై చర్యలు తీసుకునేలా చట్టం తెచ్చింది. పదికోట్ల వరకు జరిమానా, పదేళ్ల వరకు జైలు శిక్ష విధించనున్నారు. ఇప్పుడు దీనిని ఉపయోగించి జార్ఖండ్ దోషులపై తొలి చర్యకు ఉపక్రమించాలి. ఇందుకోసం రాహుల్ కూడా పట్టుబట్టాలి. కేవలం అమిత్ షా రాజీనామా చేయాలన్న రాజకీయ డిమాండ్‌తో పార్లమెంట్‌ను అడ్డుకుంటూ విలువైన ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు. పార్లమెంట్ నడవకుండా చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రం చర్యలు తీసుకున్నందున, ఇక జార్ఖండ్‌పై రాహుల్ దృష్టిసారిస్తే మంచిది. మరోవైపు జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ప్రారంభించింది. ఈ వ్యవహారంపై మాట్లాడుతూ.. విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లలో దాదాపు 98 శాతం అంశాలను ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. 2023, 2025 సంవత్సరాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ నియామక పరీక్షలతో పాటు 14వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షను రద్దు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. అయితే సర్వీస్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్షను రద్దు చేయడం, అలాగే నియామక పరీక్షల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిబిఐ దర్యాప్తు జరిపించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించలేదు. మంత్రి సుదివ్య కుమార్ సోను ప్రకారం.. సిజిఎల్ పరీక్షను రద్దు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏకపక్షంగా అంగీకరించలేదని తెలిపారు. ఈ పరీక్ష హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాల పరిధిలో నిర్వహించబడినందున, ప్రభుత్వం స్వయంగా దానిని రద్దు చేయలేదని వివరించారు. అయితే ప్రభుత్వం తమ డిమాండ్లలో 98 శాతం అంగీకరించిందన్న వాదనను నిరసన చేస్తున్న విద్యార్థులు తిరస్కరించారు. విద్యార్థులు ప్రభుత్వ ప్రతిపాదనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సోమవారం 'విధానసభ ఘెరావ్' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తమ 'కప్పిపుచ్చే ప్రయత్నాలు' చేసిందనే ఆరోపణలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. నియామక పరీక్షల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై నిజాలను వెలుగులోకి తీసుకురావడానికి, బాధ్యులను గుర్తించడానికి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ అవసరమని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి తమ డిమాండ్లను శాంతి యుతంగా వివరించాలని విద్యార్థి నాయకులు సూచించారు. సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో అవకతవకల ఆరోపణలపై ఇడి రంగంలోకి దిగడంతో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు ప్రభుత్వం ఇడి, సిఐడి దర్యాప్తులకు అంగీకరించగా, మరోవైపు విద్యార్థులు మాత్రం సిబిఐ వంటి స్వతంత్ర దర్యాప్తు కోరుతూ తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు న్యాయం జరిగేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అవకతవకు కారకులైన వారిని ఊచలు లెక్క బెట్టేలా చేయాలి. అప్పుడే వారికి న్యాయం జరుగతుంది. అలాగే ఇతరులకు తగిన గుణపాఠం కలిగేలా కొత్త చట్టం ద్వారా చర్యలు తీసుకోవాలి.

## ఆల్విన్ కాలనీలో భక్తుల ఆనందోత్సాహాల మధ్య

# ఘనంగా ఫలహార బండి ఊరేగింపు

### ఫలహార బండి ఊరేగింపు లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ శ్రీ మహంకాళి బోనాల జాతర సందర్బంగా అల్విన్ కాలనీ ఫేస్2 కట్ట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మహిళ అధ్యకురాలు శ్రీదేవీ తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్టాప్ నుండి శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం పాలహార బండి పోతారాజుల విన్యాసం, ఆల్విన్ సొసైటీ పెద్దలు కృష్ణరెడ్డి, సమ్మారెడ్డి, కొండారెడ్డి, స్వరాజ్యం, శ్రీనివాసరావుల ప్రోద్బలంతో ఉరేగిపు నిర్వహించడం అమ్మవారి దివ్యమైన ఆశిషులు ప్రజాలందరిపైన ఉండాలని ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి అమ్మవారి ఊరేగింపు దర్శన భాగ్యం కల్పించిన సొసైటీ సబ్యులకు ధన్యవాదాలు తెల్పుతూ వారి ఆదరణ ప్రేమ నాపై ఎల్లవేళలా ఇలాగే కొనసాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గుట్ట సాయి స్వరూప్, బంగారి సాగర్, ఎల్లాగౌడ్, దాయనంద్, రాజుయాదవ్, నవీన్, దీరాజ్ తదితరులతోపాటు కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.




## ఘనంగా కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్, నాయకులు, కార్యకర్తలు**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై సాధు ప్రతాప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, అధ్యక్షులు నాగిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, విఠల్ రెడ్డి, మైకేల్, సంజీవరావు, జి.వి.ఆర్., రంగమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధు ప్రతాప్ రెడ్డి తన జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ మహిళలకు, పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్, అరవింద్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు, కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాధు ప్రతాప్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవతో జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

## ఫతేనగర్‌లో కన్నుల పండువగా అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు

పోతరాజు విన్యాసాలతో ప్రత్యేక ఆకర్షణ

క్రాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకను తిలకించిన ప్రజలు, భక్తులు



**బాలానగర్, ఆగష్టు 10:(క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్డులో అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు సోమవారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది. ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్రాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ వేడుకకు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల కోలాటాలు, పోతరాజుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫతేనగర్ నడిబొడ్డున సాగిన ఊరేగింపుతో పరిసర ప్రాంతాలు భక్తి పారవశ్యంలో మునిగిపోయాయి. మహిళలు, యువత, కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, టీపీసీసీ ప్రోటోకాల్ ౘ కోఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి సూరజ్ తివారి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె. రాజు ముదిరాజ్, కె. రమేష్, డీసీసీ కార్యదర్శి కె. వినయ్, బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్, ఎస్.ఆర్. ఏసీపీ రాఘవేందర్ రావు తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.కాంగ్రెస్ కార్యకర్తలు, క్రాంతి ముదిరాజ్ మిత్రబృందం, స్నేహితులు,



## తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయండి

సుమారుగా లక్ష మంది ఉద్యమకారులకు న్యాయం చేయండి
మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తాం

డాక్టర్ పిడమర్తి రవి , డాక్టర్ కె.వి కృష్ణారావు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** రెండు తరాల తెలంగాణ ఉద్యమాకారులను సుమారుగా లక్ష మందిని గుర్తించండి కాంగ్రెస్ మళ్ళీ గెలుస్తుందని , అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ పిడమర్తి రవి , డాక్టర్ కె.వి కృష్ణారావు అన్నారు . చిన్నారి హాస్పిటల్ డైరెక్టర్ ఆఫీస్ లో రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం కరపత్రాన్ని జమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి , తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ కె.వి కృష్ణారావు మరియు మిగతా నాయకులతో కలిసి ఆవిష్కరించారు . తెలంగాణ రాష్ట్రంలో అమరవీరుల కుటుంబాలు ఉద్యమంలో గాయపడిన వారు ఆగిపోయింది జైలుకుపోయిన వారు ఉద్యమం నడిపిన వారు సంఘాలు ఏర్పాటు చేసిన వాళ్లు అందరిని కలిపి లక్ష మందిని గుర్తించాలని వారికి 250 చదరపు గజాల స్థలం మరియు పెన్షన్ , గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిడమర్తి రవి కోరారు . సెప్టెంబర్ 16న హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే అపూర్వ సమ్మేళనానికి 1969 - 2009 ఉద్యమకారులు హాజరుకావాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దేవి రెడ్డి విజయ్ , మట్టి గురుమూర్తి , జిల్లా విజయ్ , రాకేష్ , భూక్య హరినాయక్ తదితరులు పాల్గొన్నారు .




## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ. కార్మిక. కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు సంఘం నాయకులు మండల కేంద్రంలో సూర్యపేట దంతాలపల్లి ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. రాస్తారోకో ఉద్దేశించి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ భారత్ అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడు లను రద్దు చేయాలని విత్తన బిల్లును వెనక్కి తీసుకోవాలని విద్యుత్తు సంస్కరణను ఆపాలని డిమాండ్ చేశారు.దేశ సార్వభౌమత్వాన్ని విదేశాలకు తాకట్టు పెట్టే విధానాలను తీసుకోవాలని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మద్దిరాల రైతు సంఘం అధ్యక్షులు సైదులు తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు సూడి మసూన్ రెడ్డి కార్యదర్శి గజ్జల శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి కూసు సైదులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంజేపెల్లి లక్ష్మయ్య వెంకట ముత్యం కార్మిక నాయకులు బత్తుల తిరుమలేశు ఉప్పునూతల రమేషు నేతి గోపి లింగారెడ్డి ప్రజాసంఘాల నాయకులు బత్తుల జనార్ధన్ తొట్ల లింగయ్య దీకొండ ఉపేందర్ బాణాల నర్సిరెడ్డి ఎర్ర ఉప్పల్ రెడ్డి బాణాల మధుసూదన్ రెడ్డి పులుసు జనార్ధన్ ఉప్పల పరమేష్ జటంగి సురేష్ బోనగిరి శ్రీకాంత్ ఎలమగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక వ్యతిరేక విధానాలు నిరసనగా ర్యాలీ

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ కేంద్ర బిజెపి. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు.. వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, రాజ్ భవన్ ముట్టడి (జైల్ బరో) బిఆర్ టియు, రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి,సిఐటియు. ఏఐటియుసి కుత్బుల్లాపూర్ మండల కార్మికులు ఆధ్వర్యంలో ర్యాలీకి బయలుదేరుతున్న రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, కార్మిక నాయకుడు రవి, రాష్ట్ర కార్యదర్శి దేశ పాక్, ట్రాన్స్పోర్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కుమార్, సంతోష్ కుమార్, సుదర్శన్, జగన్, కిరణ్, ధర్నాకు బయలుదేరుతుంటే అక్రమంగా కార్మిక నాయకులను అరెస్టు చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు. యూనియన్ కార్మికులు రవి మాట్లాడుతూ మాకు న్యాయం జరిగే వరకూ మేము కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడుతూనే ఉంటామని తెలపడం జరిగింది.ఇలాంటి ఎన్ని ఎన్ని కుట్రలు చేసి అరెస్టులు చేసిన కార్మికుల కోసం మేము న్యాయం జరిగేదాకా పోరాటం చేస్తామని తెలిపారు.

## కేపీహెచ్‌బీ పరిధిలో 60 ఏళ్ల వ్యక్తి అదృశ్యం

**ఇంటి నుంచి వెళ్లిన రాములు.. ఆచూకీ కోసం పోలీసుల గాలింపు**



**కూకట్ పల్లి, ఆగస్టు 10 (క్రైమ్ మిర్రర్) :** కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో 60 ఏళ్ల వ్యక్తి అదృశ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. సాయి ప్రశాంత్ కాలనీ, తులసి నగర్ కమిటీ హాల్ సమీపంలో నివాసం ఉంటున్న కత్రావత్ రాములు (60) అనే వ్యక్తి ఈ నెల 5వ తేదీ రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఆగస్టు 5న రాత్రి సుమారు 8 గంటల సమయంలో రాములు, కుటుంబ సభ్యుల మధ్య వివాదం జరిగింది. ఈ క్రమంలో బుజ్జితో మాటామాటా తీవ్రరూపం దాల్చడంతో ఆయనను ఇంటి నుంచి వెళ్లిపోవాలని చెప్పినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన రాములు ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆ రాత్రి ఆయన ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్‌డ్ ఆఫ్ వస్తుండటంతో ఆందోళనకు గురయ్యారు. బంధువులను సంప్రదించినా సమాచారం లభించలేదు. అయితే ఆగస్టు 7న ఉదయం సుమారు 10 గంటల సమయంలో బంధువు వినోద్ రాములను చూసినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఆ తర్వాత నుంచి ఆయన ఫోన్ స్విచ్‌డ్ ఆఫ్‌లో ఉండటంతో ప్రస్తుతం ఆచూకీ తెలియరాలేదు. రాములు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఎత్తు సుమారు 5 అడుగులు. ఈ ఘటనపై ఆయన భార్య కత్రావత్ జెమిని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేపీహెచ్‌బీ పోలీసులు అదృశ్యం కేసుగా నమోదు చేసి రాములు ఆచూకీ కోసం గాలిస్తున్నారు. రాములు గురించి సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

# పోచమ్మ తల్లి బోనాల వేడుకల్లో ఘన సన్మానాలు

## కంచి మహేందర్ ఆధ్వర్యంలో వైభవంగా కార్యక్రమాలు

## భక్తులతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు





**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (క్రైమ్ మిర్రర్) :** ఆషాఢ మాసం బోనాల పండుగను పురస్కరించుకుని ఫతేనగర్‌లోని పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్--మల్కాజ్‌గిరి పట్టణ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, శంకర్ యాదవ్, వడ్డేపల్లి రాజేశ్వర్ తదితరులు పోచమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆధ్వర్యంలో ప్రముఖులను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులతో పండుగ సందడి నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాలు, భక్తుల సందడి, మంగళ వాయిద్యాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. కాంచి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం, బోనాల వేడుకలు భక్తులను, స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



# మూసాపేట్‌లో ఘనంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు

**కూకట్ పల్లి, అగస్ట్ 10 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట సర్కిల్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ ఊరేగింపులో మున్నూరు కాపు సంఘం సభ్యులు, యువకులు, సంఘ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ రావు, మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లా జీత్ రావు, తూము నర్సింగ్ రావు, జగదీష్, వేణు, బాబు రావు, యువక మండలి అధ్యక్షుడు తూము మనోజ్ కుమార్, సప్పిడి వెంకటేష్, యువక మండలి ప్రధాన కార్యదర్శి సప్పిడి శశాంక్ తో పాటు మున్నూరు కాపు సంఘం పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డు లేక యాక్సిడెంట్లు అవుతున్న పట్టించుకునే నాధుడే లేడు

## డబుల్ బెడ్రూమ్ కాలనీకి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి

## పెబ్బేరు ఎస్ఐ కి వినతిపత్రం అందజేసిన బాధితులు



**వనపర్తి ఆగస్టు10 క్రైమ్ మిర్రర్ :** డబుల్ బెడ్రూమ్ కాలనీ నుంచి పెబ్బేరు పట్టణానికి రాకపోకలు సాగించేందుకు సర్వీస్ రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిపై వ్యతిరేక దిశలో ప్రయాణించాల్సి రావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. తాజాగా జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా డబుల్ బెడ్రూమ్ కాలనీకి సర్వీస్ రోడ్డు లేదా ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని సోమవారం ఎస్ఐ వెంకటేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు.

# జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ట్రేడ్ యూనియన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా కొమ్ము రాజేష్



**మందమర్రి టౌన్ ఆగస్టు 10 క్రైమ్ మిర్రర్:** ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ట్రేడ్ యూనియన్ కన్వీనర్‌గా వాస్తవ గమ్యం ఎడిటర్ కొమ్ము రాజేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంక్షేమ సంఘం నాయకులు, ప్రతినిధులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేస్తూనే, జర్నలిస్టులా సంక్షేమం కోసం ముందుకు రావడం అభినందనీయమని జర్నలిస్ట్ సంక్షేమ సంఘం నాయకులు కొనియాడారు. వీరి నాయకత్వంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జె.స.స ట్రేడ్ యూనియన్ మరింత బలోపేతం కావాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం కొమ్ము రాజేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి, శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో యూనియన్ విస్తరణకు, జర్నలిస్టులు, కార్మికుల హక్కుల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# జుకల్‌లో అంగరంగ వైభవంగా ఆషాఢ మాస బోనాల పండుగ సంబరాలు





**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ మండల పరిధిలోని జుకల్ గ్రామంలో ఆషాఢ మాస బోనాల పండుగ సంబరాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. గ్రామ సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ, పార్టీ గ్రామ అధ్యక్షుడు జంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులందరి భాగస్వామ్యంతో ఈ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గ్రామంలోని మహిళలందరూ తెల్లవారుజామునే లేచి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. రంగురంగుల ముగ్గులు, తోరణాలతో గ్రామాన్ని సుందరంగా అలంకరించారు. మహిళలు అమ్మవారికి నైవేద్యంగా అన్నం, బెల్లం, పాలు, పెరుగుతో తయారు చేసిన బోనాలను నెత్తిన ఎత్తుకుని, మంగళహారతులు, పోతురాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు జంగారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక బోనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మన ఊరి ఆరాధ్య దైవమైన పోచమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ గ్రామస్తులందరిపై ఉండాలని, కాలకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి రైతన్నలు సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. పోచమ్మ తల్లి దివ్య దీవెనలతో గ్రామప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల భక్తి పారవశ్యంతో మారుమోగింది. పూజలు ముగిసిన అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ గావించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిశాయి.



# 12న పెబ్బేరులో యువ సమ్మేళనం

**వనపర్తి ఆగస్టు10 క్రైమ్ మిర్రర్ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పెబ్బేరు ఖండ్ ఆధ్వర్యంలో ఈ నెల 12న యువ సమ్మేళనం నిర్వహించనున్నారు. వల్లపురెడ్డి రాంరెడ్డి ఫంక్షన్హాల్లో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ అప్పాల ప్రసాద్, రావుల రవీంద్రనాథ్ రెడ్డి హాజరుకానున్నారు. యువతలో దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ పెంపొందించేందుకు సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా ఆషాఢ గోరింటాకు పండుగ

**కోదాడ ఆగస్టు 10 క్రైమ్ మిర్రర్:** కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో సోమవారం మహిళలు ఆషాఢ గోరింటాకు పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు గోరింటాకు పెట్టుకుని పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆషాఢ మాస విశిష్టత, సంప్రదాయాల ప్రాధాన్యతను గుర్తుచేసుకుంటూ వేడుకలు నిర్వహించడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బండి సావిత్రి, వట్టికూటి నాగమణి, వట్టికూటి నాగలక్ష్మి, బత్తిని హైమావతి, రెడ్డబోయిన లావణ్య, పనస మణి, భావన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పర్‌పల్లిలో మిన్నంటిన బోనాల జాతర ఉత్సవాలు



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** ఉప్పర్‌పల్లి గ్రామంలో మహంకాళమ్మ, పోచమ్మ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో కన్నులపండువగా ముగిసాయి. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో లాల్ దర్వాజా బోనాల తర్వాతి వారంలో, ఆషాఢ మాసపు చివరి ఘట్టంగా ఉప్పర్‌పల్లి బోనాల సంబరాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలోనే నిన్న (9వ తేదీ) సాయంత్రం గ్రామస్తులందరూ కలసికట్టుగా మహా మహంకాళమ్మ అమ్మవారికి బోనాలను ఎంతో కోలాహలంగా సమర్పించారు. ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం పోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు పెద్ద ఎత్తున గండ దీపాలు, భక్తిశ్రద్ధలతో ఎత్తిన బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో గ్రామ పెద్దలు, వివిధ రంగాల ప్రముఖులు మరియు ఉప్పర్‌పల్లి గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో సామ భూపాల్ రెడ్డి, యెంపల్లి మోహన్ రెడ్డి, రేస్ నరసింహారెడ్డి, బొక్కా బాల్ రెడ్డి, పుస్తకాల నరసింహారావు, పోరెడ్డి విజయపాల్ రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, కిట్టు, కిషన్ రావు, బొక్కా మల్లారెడ్డి, ఎ. భూపాల్ రెడ్డి, భుజంగం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సందీప్ గౌడ్, మహేందర్, శ్రీవర్ధన్, సజీవన్, పసుపుల దినేష్, వై. శ్రీధర్ రెడ్డి, సిహెచ్ వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, మధు, సుధాకర్, గోపి లతో పాటు అనేకమంది ఉప్పర్‌పల్లి గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# బిసిల ఆత్మగౌరవాన్ని అనగదొక్కుతున్నారు

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పురుషోత్తమ రావు పటేల్





**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** అన్ని ప్రభుత్వాలు బిసిలను, బిసిల ఆత్మగౌరవాన్ని అనాదిగా అనగదొక్కుతూనే ఉన్నాయని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ మండిపడ్డారు. కోకాపేట మున్నూరు కాపు ఆత్మగౌరవ భవన ప్రాంగణంలో సామాజిక న్యాయ శిఖరం, బహుజన కుల పితామహుడు దివంగత పి. శివశంకర్ 97వ జయంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పురుషోత్తమ రావు పటేల్ మాట్లాడుతూ, దేశ అత్యున్నత రాజకీయాల్లో కీలక భూమిక పోషించి బిసిలకు రిజర్వేషన్లు సాధించిన పంజాల శివశంకర్ విగ్రహం కూడా నెలకొల్పలేని ప్రభుత్వాల భరతం పడతామని హెచ్చరించారు. కోకాపేటలో జరిగిన ఈ జయంతి సభలో పలువురు వక్తలు ప్రసంగించారు. ట్యాంక్ బండ్ పై పంజాల శివశంకర్ విగ్రహం నెలకొల్పడంతో పాటు నల్సార్ విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్ట్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రమేష్ హజారి మాట్లాడుతూ ఏది సాధించాలన్నా ఐక్యమత్యమే బలమని, మున్నూరు కాపులు ఏకతా టిపైకి వచ్చి అనుకున్నది సాధించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, అధికార ప్రతినిధి మంగళారపు లక్ష్మణ్ మాట్లాడుతూ శివశంకర్ తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శివశంకర్ ఎన్నో త్యాగాలు చేశారని, ముఖ్యంగా ప్రతి బిడ్డ ఉన్నత చదువులు చదువుకోవాలని ఆకాంక్షించేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్, ట్రస్ట్ బోర్డు సభ్యులు పన్నాల విష్ణువర్ధన్ పటేల్, గోపాల గణేష్ పటేల్, ఆవుల రామారావు పటేల్, ఇందురి తిరుపతి పటేల్, చేవెళ్ల ప్రసాద్ పటేల్, ఆత్మగౌరవ సేన అధ్యక్షుడు ఉగ్గే శ్రీనివాస్ పటేల్, కంటే సాయన్న పటేల్, స్వామి వివేక్ పటేల్, మాలి కరుణాకర్ పటేల్, మీరంపల్లి ప్రభాకర్ పటేల్, మీరంపల్లి సత్యం పటేల్, ఆనంతుల నవీన్ పటేల్, అరె క్రాంతి పటేల్, తోట రాజు పటేల్, చక్రం నాగరాజు పటేల్, అనికేత్ పటేల్, ప్రవీణ్ పటేల్, గోపాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలపై నిరంతరం పోరాడుతాం

## టిడబ్ల్యూజెఎఫ్ కార్యదర్శి కొత్తకొండ సత్యం

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 09:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్లకు అతీతంగా నిరంతరం పోరాడతామని పటాన్‌చెరు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) డివిజన్ కార్యదర్శి కొత్తకొండ సత్యం అన్నారు. ఇటీవల నిర్వహించిన పటాన్‌చెరు టిడబ్ల్యూజెఎఫ్ మూడో మహాసభలో కార్యదర్శిగా మరోసారి ఎన్నికైన సందర్భంగా సోమవారం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో సీనియర్ జర్నలిస్టులు సత్యంను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ.. తనపై అభిమానంతో సన్మానించిన జర్నలిస్టులకు పటాన్‌చెరు టిడబ్ల్యూజెఎఫ్ డివిజన్ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో శేఖర్ గౌడ్, మహేష్ గౌడ్, విజయ్, జింకల శ్రీనివాస్, మున్నీ శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా బోనాల ఉత్సవాలు





## హాజరైన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాసపు బోనాల వేడుకలు కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ల పరిధిలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ పవిత్రమైన సందర్భంలో కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పలు ప్రముఖ దేవాలయాలను సందర్శించారు. అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాల్లో ఫలహారం బండి కార్యక్రమాలు, ఆధ్యాత్మికంగా సాగిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి స్వయంగా పాల్గొని భక్తులతో కలిసి ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా బోనాలు, తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు, మహిళలకు, యువతకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ మట్టి వాసన, భక్తి శ్రద్ధలు ప్రతిబింబించే పండుగ బోనాలు అని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సకల ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని, ఊరు అన్ని రంగాల్లో సమృద్ధిగా వర్ధిల్లాలని ఆ మహంకాళి అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సాంప్రదాయాలను, ఐక్యతను కాపాడుకుంటూ వేడుకలను ఇంత వైభవంగా నిర్వహించిన నిర్వాహకులకు, పాల్గొన్న భక్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్, ధర్మారెడ్డి, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రాఘవేంద్ర యాదవ్, రాజేష్ యాదవ్, శీలం తిరుపతి రెడ్డి, మైసిరెడ్డి, ఈర్లపల్లి ప్రవీణ్, కొంపల్లి జగదీష్ నేత , వెంకటరమణ,సరిత, సుగుణమ్మ, శశి, అనిల్, రాజు, ఈశ్వర్, రాజేష్, క్రాంతి యాదవ్, సరికొండ దుర్గేష్, రవీందర్ యాదవ్, మధు గౌడ్, సంతోష్ గౌడ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుప్త నిధుల పేరుతో రూ.కోటి మోసం

## నలుగురు ముఠా సభ్యుల అరెస్ట్





**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** ఇళ్ల కింద గుప్త నిధులు ఉన్నాయంటూ అమాయకులను నమ్మించి రూ. కోటి వరకు వసూలు చేసిన మోసపూరిత ముఠాను శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్, రాజేంద్రనగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు మహ్మద్ మునావర్‌తో పాటు సయ్యద్ అలీ అష్రఫ్, మహ్మద్ హాజీ, మహ్మద్ సల్మాన్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితుల ఇళ్ల కింద గుప్త నిధులు ఉన్నాయని నమ్మించే నిందితులు, వారు సూచించిన ప్రదేశాల్లో గుంతలు తీయించేవారు. తాము ముందుగానే సిద్ధం చేసుకున్న బొగ్గు, నకిలీ బంగారు నాణేల సంచులను ఆ గుంతల్లో రహస్యంగా ఉంచేవారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ బొగ్గు బంగారంగా మారడానికి కొంత సమయం పడుతుందని నమ్మబలికి డబ్బులు తీసుకుని అక్కడి నుంచి పరారయ్యేవారు. ఈ తరహాలోనే వివిధ ప్రాంతాల్లో సుమారు 11 మందిని మోసం చేసి దాదాపు కోటి రూపాయల వరకు వసూలు చేసినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు. నిందితుల నుంచి రెండు కార్లు, ఒక ఆటో, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు చరవాణులు, 25 నకిలీ బంగారు నాణేలు, ఆరు కిలోల బొగ్గు, నాలుగు కిలోల మట్టి మరియు పూజా సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు మునావర్‌పై గతంలోనూ బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో మోసం కేసు నమోదై ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. గుప్త నిధుల పేరుతో ఎవరైనా మోసం చేసేందుకు ప్రయత్నిస్తే ప్రజలు అసలు నమ్మవద్దని, అలాంటి అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పటాన్‌చెరులో నేడు టియుడబ్ల్యుజె-ఐజెయు నియోజకవర్గ సమావేశం




పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 10: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్-ఐజెయు ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి టియుడబ్ల్యుజె--ఐజెయు కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంఘం బలోపేతం, నియోజకవర్గ స్థాయిలో కార్యవర్గ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించనున్నారు. సమావేశానికి టియుడబ్ల్యుజె--ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ.కె. ఫైజల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, అడహక్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్దుల్ బాసిద్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆసిఫ్, ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రటరీ చెన్న బసవేశ్వర్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్ తదితరులు పాల్గొననున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులందరూ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని టియుడబ్ల్యుజె--ఐజెయు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్‌కుమార్ కోరారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్.. ఘోర ప్రమాదం

- గాయపడిన వ్యక్తికి సాయం చేయకుండా పరారీ..
- నలుగురు అరెస్ట్



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మద్యం సేవించి అత్యంత వేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఓ వ్యక్తి మృతికి కారణమైన ఘటనలో నార్సింగి పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ప్రమాదం అనంతరం తీవ్రంగా గాయపడిన వ్యక్తికి వైద్య సహాయం అందించకుండా ప్రమాదానికి కారణమైన వాహనాన్ని లాక్ చేసి నిందితులు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల దర్యాప్తు ప్రకారం అర్ధరాత్రి నిందితులు మద్యం సేవించి టిఎస్07జెఎస్0407 నంబర్ గల వాహనంలో లంగర్‌హౌజ్ వైపు బయలుదేరారు. తెల్లవారుజామున సుమారు 5.15 గంటల సమయంలో సాయి రామ్ టెంపుల్ కమాన్ సమీపంలో ఉప్పరి వీరేష్ అధిక వేగంతో, ర్యాష్‌గా వాహనం నడుపుతూ దమ్ము రవీందర్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రవీందర్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం అదే వాహనం మరో ద్విచక్ర వాహనంతో పాటు హార్డ్‌వేర్ షాప్ మెట్లను కూడా ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం అనంతరం రవీందర్ తీవ్రంగా గాయపడి రక్తస్రావంతో ఉన్న విషయాన్ని నిందితులు గమనించినప్పటికీ, అతడికి ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేయకపోవడంతో పాటు ఎలాంటి వైద్య సహాయం అందించలేదని దర్యాప్తులో వెల్లడైంది. స్థానికులు గాయపడిన వ్యక్తికి వెంటనే వైద్య సహాయం అందించాలని సూచించినప్పటికీ నిందితులు ప్రమాదానికి కారణమైన వాహనాన్ని లాక్ చేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. తీవ్ర గాయాలతో రవీందర్ మృతి చెందాడు. ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ప్రత్యక్ష సాక్షులు, ఇతర సాక్షులను విచారించడంతో పాటు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రఫ్ స్కెచ్, సీసీటీవీ ఫుటేజీ, వాహన వివరాలు, వైద్య ఆధారాలు తదితర సాక్ష్యాలను సేకరించారు. వాటి ఆధారంగా నిందితుల ప్రమేయాన్ని ప్రాథమికంగా నిర్ధారించి నలుగురిని అరెస్ట్ చేశారు.

# ప్రత్యామ్నాయ పంటలను పండించాలి



**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలో సోమవారం అధికారులు"రైతులతో మాట పంట మార్పిడికి బాట" అనే కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటల నీటి నిర్వహణపై అవగాహన కార్యక్రమము ను ఏర్పాటు చేసి పరిస్థితులను వివరించారు.కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతు సోదరులందరూ ప్రత్యామ్నాయ పంట లను నీటిని తక్కువగా వినియోగిస్తున్న కంది, పెసర్లు మినుములు, వేరుశనగ, జొన్న మరియు ఉద్యాన సాగు చేయాలని వివరించారు.ఈ కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారి డిడి గ్రౌండ్ వాటర్ భారతి ఎంపీడీవో పి.సునిత, తహసిల్దార్ శ్రీనివాస రావు,సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, రైతు సంక్షేమ ప్రతినిధులు, పాల్గొన్నారు.





# పేదల జోలికొస్తే ఖబడ్దార్

## టీఆర్‌పీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హెచ్చరిక

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రాంతంలో కొన్ని దశాబ్దాలుగా నివసిస్తున్న 300 పేద కుటుంబాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అండగా నిలిచారు. తమ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియా మరియు వారికి వత్తాసు పలుకుతున్న పోలీసుల తీరుపై మల్లన్న తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాధితులకు ధైర్యం చెబుతూ, వారి హక్కుల కోసం తాను ఎందాకైనా వెళ్లడానికి వెనుకాడబోనని స్పష్టం చేశారు. సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని మల్లన్న గుర్తు చేశారు. అయినప్పటికీ, రాజేంద్రనగర్ పోలీసులు రియల్ ఎస్టేట్ మాఫియా మరియు పక్కనే ఉన్న విల్లా యజమానుల దగ్గర లంచాలు తీసుకుని, గుండాలతో జతకట్టి పేదలను వేధిస్తున్నారని మండిపడ్డారు. పోలీసులే గుండాలను పెట్టి ప్రజలను కొట్టడం, ఇళ్ల నుంచి తరిమేయడం వంటి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కోర్టు తీర్పును ధిక్కరించి పోలీసులు భూముల్లోకి వస్తే, వారి పేర్లను వీడియో తీసి పెట్టాలని, స్వయంగా తానే వారిపై హైకోర్టులో కేసులు వేయిస్తానని హెచ్చరించారు. ప్రజలను పోలీస్ స్టేషన్‌కు పిలిచి రాజీ పడాలని ఒత్తిడి చేసే అధికారులను రేపు దోషులుగా బోనులో నిలబెడతామని స్పష్టం చేశారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడిన మల్లన్న, బాధితుల భూమిలో నుంచి ఇంచు భూమి కూడా పోనివ్వనని, కొండంత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పోలీసులు లేదా



గుండాలు అర్ధరాత్రి వేళ వచ్చినా సరే, ఒక్క ఫోన్ కాల్ చేస్తే తాను రాత్రి 2 గంటలకైనా నేరుగా అక్కడికి చేరుకుంటానని హామీ ఇచ్చారు. ఈ పోరాటంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సైన్యం కూడా ప్రజలకు తోడుగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని చెప్పారు. గతంలో గౌలిదొడ్డి వద్ద పేదల భూములను కబ్జా చేయడానికి గుండాలు ప్రయత్నించినప్పుడు, తానే స్వయంగా వెళ్లి అక్కడ కట్టిన రేకుల షెడ్లను తొలగించానని మల్లన్న గుర్తు చేశారు. నేడు అక్కడ పేదలే నివాసముంటున్నారని, అదే తరహాలో రాజేంద్రనగర్ పేదలకు కూడా న్యాయం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. భూ సమస్యపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్, హోమ్ కార్యదర్శి మరియు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు అందజేస్తున్నట్లు తెలిపారు. బాధ్యులైన పోలీసులపై, కబ్జాదారులపై చట్టపరమైన పోరాటం చేస్తామని, పేదలకు న్యాయం జరిగే వరకు విశ్రమించబోనని వెల్లడించారు.



# బంగారు మైసమ్మ ఆలయంలో ఘనంగా తొట్టెల ఊరేగింపు

### ఆషాఢ బోనాల వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా కాటేదాన్, గణేష్‌నగర్‌లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్యంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, తొట్టెల ఊరేగింపులో పాల్గొని భక్తులతో కలిసి బోనాల ఉత్సవాల్లో సందడి చేశారు. ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన తొట్టెల ఊరేగింపుతో కాటేదాన్, గణేష్‌నగర్ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# శ్రీరామ్ నగర్ కాలనీలో వివాహిత మృతి

### భర్తతో గొడవ అనంతరం ఘటన..

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శ్రీరామ్ నగర్ కాలనీలో శిక్షా అంజలి కుమారి అనే వివాహిత మృతి చెందిన ఘటనపై మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం.. అంజలి కుమారికి 2026 ఏప్రిల్ 30న చందన్ కుమార్‌తో వివాహం జరిగింది. వివాహం అనంతరం దంపతులు శ్రీరామ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వైవాహిక జీవితానికి సంబంధించిన విషయాలపై దంపతుల మధ్య అప్పుడప్పుడు గొడవలు, వాగ్వాదాలు జరిగేవని ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ఆగస్టు 9న భోజనం విషయంలో అంజలి కుమారి, ఆమె భర్త చందన్ కుమార్ మధ్య గొడవ జరిగినట్లు సమాచారం. ఈ సందర్భంగా చందన్ కుమార్ అంజలి కుమారిని నెట్టివేయడంతో ఆమె గోడకు తగిలి కిందపడిపోయి స్పృహ కోల్పోయినట్లు మృతురాలి తల్లి ఫిర్యాదులో ఆరోపించారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించడంతో పాటు సంబంధిత వ్యక్తులను విచారిస్తున్నారు. అలాగే వైద్య, ఫోరెన్సిక్ ఆధారాలను సేకరిస్తున్నారు. అంజలి కుమారి మృతికి ఖచ్చితమైన కారణాన్ని నిర్ధారించేందుకు పోస్ట్‌మార్టం నివేదికతో పాటు ఇతర శాస్త్రీయ ఆధారాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దర్యాప్తు పూర్తయిన అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# హర్ ఘర్ తిరంగాలో ఉత్సాహంగా పాల్గొనాలి

### ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

న్యూఢిల్లీ,ఆగస్ట్10: మన జాతీయ పతాకం దేశానికి గర్వకారణమని, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని అన్నారు. త్రివర్ణ పతాకం మనకు నిరంతర ప్రేరణ శక్తి అని పేర్కొన్నారు. ఏటా స్వాతంత్య దినోత్సవం నాడు కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని 2022 నుంచి ప్రభుత్వం 'హర్ ఘర్ తిరంగా' నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈసారీ జాతీయ జెండాను ఎగురవేసి.. వికసిత భారత్‌కు మన ఉమ్మడి కట్టుబాటును చాటుదామని మోదీ కోరారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నవారు కనబరిచిన ధైర్యసాహసాలు భారతీయుల్లో ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ గుర్తుండిపోతాయని మోదీ కొనియాడారు. 1942 ఆగస్టు 9న మహాత్మా గాంధీ నేతృత్వంలో మొదలైన ఉద్యమం మన దేశ స్వాతంత్య పోరాటానికి నిర్ణయాత్మక ప్రేరణను ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఇదిలావుంటే తమ రాష్ట్రంలో వందేమాతర గీతాన్ని పూర్తిగా పాడబోమని కేరళ ఆరోగ్యశాఖ మంత్రి కె.మురళీధరన్, కాంగ్రెస్ ఎంపీ రాజ్‌మోహన్ ఉన్నిథాన్ స్పష్టం చేశారు. గతంలో మాదిరిగానే గీతంలోని మొదటి రెండు చరణాలనే పాడతామని తెలిపారు.



# సీఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు



### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 10:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ నెల 15న సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్, సంబంధిత అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి పాల్గొనే సమావేశం నిర్వహించనున్న అంబేద్కర్ స్టేడియం, హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం తారా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గంజీ మైదానం తదితర ప్రాంతాలను వారు సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. సమావేశ ప్రాంగణంలో ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, వీఐపీ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలు, అత్యవసర సేవల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్, ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్యగౌడ్, వర్టికల్ డీఎస్పీ సురేందర్‌రెడ్డి, సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ రామునాయుడు, ఆర్ఐలు అశోక్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

### సర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బదిలీలపై నిషేధం

అమరావతి:ఏపీలో కీలక అధికారుల బదిలీలపై నిషేధాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియ నేపథ్యంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కీలక ప్రభుత్వ అధికారుల బదిలీలు, పోస్టింగులపై నిషేధాన్ని అక్టోబర్ 3 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కీలక అధికారుల బదిలీలకు బ్రేక్ పడనుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు జులై 1, 2026 అర్హత తేదీగా నిర్ణయించారు. ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం(ఈసీ) సవరించింది. దీని ప్రకారం, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ÷–లకెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ÷–లకెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ సెప్టెంబర్ 28 వరకు కొనసాగనుంది. అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయండి

### సుమారుగా లక్ష మంది ఉద్యమకారులకు న్యాయం చేయండి
### మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తాం

డాక్టర్ పిడమర్తి రవి  డాక్టర్ కె.వి కృష్ణారావు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రెండు తరాల తెలంగాణ ఉద్యమాకారులను సుమారుగా లక్ష మందిని గుర్తించండి కాంగ్రెస్ మళ్ళీ గెలుస్తుందని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ పిడమర్తి రవి, డాక్టర్ కె.వి కృష్ణారావు అన్నారు చిన్నారి హాస్పిటల్ డైరెక్టర్ ఆఫీస్ లో రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం కరపత్రాన్ని జమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి , తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ కె.వి కృష్ణారావు మరియు మిగతా నాయకులతో కలిసి ఆవిష్కరించారు తెలంగాణ రాష్ట్రంలో అమరవీరుల కుటుంబాలు ఉద్యమంలో గాయపడిన వారు ఆగిపోయింది జైలుకుపోయిన వారు ఉద్యమం నడిపిన వారు సంఘాలు ఏర్పాటు చేసిన వాళ్లు అందరిని కలిపి లక్ష మందిని గుర్తించాలని వారికి 250 చదరపు గజాల స్థలం మరియు పెన్షన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిడమర్తి రవి కోరారు. సెప్టెంబర్ 16న హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే అపూర్వ సమ్మేళనానికి 1969 – 2009 ఉద్యమకారులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దేవి రెడ్డి విజయ్ , మట్టి గురుమూర్తి , జిల్లా విజయ్ , రాకేష్ , భూక్య హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుగా పండ్ల బండి సైదులు

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు బట్లకాల్వ ముదిరాజ్ కుల సంఘం తొలి సారిగా నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిట్టగోని సైదులు ముదిరాజ్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడు జిట్టగోని మారయ్య, కార్యదర్శి కట్ట హరికృష్ణ,కోశాధికారి నారగోని జగన్,సహాయ కార్యదర్శి నారగోని కిరణ్, గౌరవ అధ్యక్షులు కట్ట యాదయ్య, జిట్టగోని రాములు, నారగోని లక్ష్మయ్య, తెలుకుంట్ల యాదయ్య ముదిరాజ్ తో పాటు మరికొంత మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.



# రైతు నడ్డి విరుస్తున్న ఎరువుల దందా..!!

## ప్రభుత్వ ధర రూ.1,350... విక్రయం రూ.1,800కు?

## మహాదేవపూర్‌లో డిఏపి అధిక ధరలపై రైతుల ఆవేదన

## నామమాత్రపు తనిఖీలతోనే అధికార యంత్రాంగం?

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** వానాకాలం సాగు ఊపందుకుంటున్న వేళ ఎరువుల ధరలు రైతులకు భారంగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో డిఏపి ఎరువులను ప్రభుత్వ నిర్దేశిత ధర కంటే అధికంగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు రైతుల నుంచి వస్తున్నాయి. 50 కిలోల డిఏపి బస్తా ప్రభుత్వ ధర రూ.1,350గా ఉండగా, కొందరు విక్రేతలు రూ.1,800 వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో బస్తాపై దాదాపు రూ.450 అదనంగా చెల్లించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. డిఏపి ధర రూ.1,350గా కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం కూడా స్పష్టం చేసింది.



**సాగు పెట్టుబడులకు తోడు ఎరువుల భారం**

ఇప్పటికే విత్తనాలు, పురుగుమందులు, కూలీల ఖర్చులు, దుక్కులు, సాగునీటి ఖర్చులతో సతమతమవుతున్న రైతులకు ఎరువులపై అదనపు భారం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు పంటకు గిట్టుబాటు ధరపై స్పష్టత లేకపోవడం, మరోవైపు అవసరమైన సమయంలో ఎరువులు అధిక ధరలకు లభిస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లోనూ డిఏపి యూరియా వంటి ఎరువులను ఎంఆర్పి కంటే అధికంగా విక్రయిస్తున్నారనే రైతుల ఫిర్యాదులు ఇటీవల నమోదయ్యాయి.

**సూరారం రైతు సాగర్ రెడ్డి ఆవేదన..**

సూరారం గ్రామానికి చెందిన రైతు సాగర్ రెడ్డి మాట్లాడుతూ... రైతు పంట పండించాలంటే ముందుగా ఎరువులు కావాలి. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఎరువు దొరకకపోతే రైతు ఎక్కడికి వెళ్లాలి? డిఏపి బస్తా రూ.1,350 ఉండాల్సి ఉండగా రూ.1,800 వరకు అడుగుతున్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెరిగిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కో బస్తాపై వందల రూపాయలు అదనంగా చెల్లించడం రైతుకు ఎంత భారమో అధికారులు అర్థం చేసుకోవాలి. రైతుల సమస్యలు తెలుసుకోవాల్సిన అధికారులు కేవలం నామమాత్రపు తనిఖీలు చేసి వెళ్లిపోతే సమస్య ఎలా పరిష్కారం అవుతుంది? నిజంగా తనిఖీలు చేస్తే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నారా లేదా అన్నది బయటపడుతుంది. రైతులపై భారం పడకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి" అని సాగర్ రెడ్డి కోరారు.

**తనిఖీలు ఎక్కడ? చర్యలు ఎక్కడ?**

ఎరువుల విక్రయ కేంద్రాల్లో ధరల పట్టికలు స్పష్టంగా ప్రదర్శిస్తున్నారా? రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇస్తున్నారా? ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పి కంటే అధికంగా వసూలు చేస్తున్నారా? అనే అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని రైతులు కోరుతున్నారు. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు తేలితే సంబంధిత వ్యాపారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అవసరమైతే లైసెన్సులపై కూడా చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**రైతు కోసం ఉన్న అధికారులు... రైతు పక్షాన నిలుస్తారా?**

ఎరువుల ధరలపై రైతుల నుంచి వస్తున్న ఆరోపణలు నిజమా? కాదా? అనేది వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టంచేయాల్సి ఉంది. కేవలం కాగితాలపై తనిఖీలు కాకుండా క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఎరువులు అందాల్సిన చోట రైతుల నుంచి అదనపు ధర ఎందుకు వసూలు చేస్తున్నారు? అధికారులకు ఈ విషయం తెలియదా? తెలిసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అనే ప్రశ్నలు ప్రస్తుతం మహాదేవపూర్ మండల రైతుల నుంచి వినిపిస్తున్నాయి. రైతు చెమటతో పంట పండుతుంది... ఆ పంటపై వ్యాపారం చేసే హక్కు ఉంది కానీ రైతు నష్టపోయేలా దోపిడీ చేసే హక్కు ఎవరికీ లేదని రైతులు స్పష్టం చేస్తున్నారు.

# మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

## కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు



న్యూఢిల్లీ,ఆగస్ట్10:దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీ గెలుపు...మీకే కాదు..దేశానికి గర్వకారణమని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీనాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలిసిన సంగతి తెలిసిందే. వారితో సరదాగా మాట్లాడిన మోదీ అథ్లెట్లకు లడ్డూలు తినిపించారు. ఈ సందర్భంగా బాక్సర్ లవ్లీనా.. గ్లాస్గోలో చేసిన పనిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ఆ రెస్టరెంట్‌లో ఏం జరిగిందని మో ప్రశ్నించగా...అదేమీ చిన్న విషయం కాదని.. దేశమంతా సుదీర్ఘకాలం గుర్తు పెట్టుకుంటుందని ల్వ్లీనా తెలిపారు. కామన్వెల్త్ గేమ్స్‌లో మంచి ప్రదర్శన చేశాం. అది చివరి రోజు. చాలా సంతోషంగా గడపాల్సిన సందర్భం. అందుకోసం ఓ రెస్టరంట్‌కు వెళ్లాం. అయితే, మన మ్యాప్ సరిగా లేదని అనిపించింది. ఇదే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లా. మార్పులు చేస్తామని చెప్పారు. సంబరాలు చేసుకుంటున్న సమయంలో మీరు మ్యాప్ ప్రాముఖ్యతను గుర్తించడం నిజంగా అభినందనీయం అని మోడీ అన్నారు.. ఆ వీడియో సాధారణమైంది కాదు. దేశ ప్రజలు సుదీర్ఘకాలం గుర్తుంచుకుంటారన్నారు. అసలేం జరిగిందంటే... గ్లాస్గోలోని ఓ రెస్టరెంట్‌కు లవ్లీనా తోపాటు కొందరు భారత అథ్లెట్లు డిన్నర్‌కు వెళ్లారు. అక్కడ ఉన్న హ్యాండ్ టవల్స్ పై భారత్ మ్యాప్ అసంపూర్తిగా ఉండటం లవ్లీనా గమనించింది. ఈశాన్య రాష్ట్రాలతోపాటు కశ్మీర్ పూర్తి భూభాగాలను ఆ చిత్రపటంలో చూపించకపోవడంతో సోషల్ మీడియా వేదికగా లవ్లీనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత రెస్టరంట్ క్షమాపణలు చెబుతూ ఓ ప్రకటనను జారీ చేసింది. అయితే, ఇది కావాలనే చేసిందని.. పొరపాటు కాదని అభిమానులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరో బాక్సర్ నరేంద్ర బేర్వాల్ గతంలో తనకు పాక్ బాక్సర్‌తో ఎదురైన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. 'పాకిస్థాన్ గురించి ఏ మాట్లాడినా నాకొక స్టోరీ గుర్తుకొస్తుంది సర్. అది 2015 మిలిటరీ గేమ్స్. నా ఫస్ట్ ఫైట్ పాకిస్థాన్ బాక్సర్‌తోనే. అప్పుడు ఉన్నతాధికారులు, సహచరులు ఒకటే చెప్పేవారు. పాక్ బాక్సర్ చేతిలో మాత్రం ఓడిపోవద్దని అనేవారు. ఆ మ్యాచ్‌లో వరుసగా రెండు రౌండ్లలో నేనే గెలిచా. మీరు 2014లో ప్రధానిగా వచ్చారు. మా ఆర్మీ కోచ్ పేరు కూడా నరేందర్ రాణా. దానిని ఉద్దేశిస్తూ సదరు పాక్ బాక్సర్ 'బ్రదర్ నీతో ఓ విషయం చెప్పాలను కుంటున్నా' అని అన్నాడు. సరే చెప్పు అని బదులిచ్చా. 'నీ పేరు నరేందర్. మీ కోచ్ పేరు నరేందర్. మీ ప్రధాని నరేంద్ర. నాకు ఇప్పట్నుంచి ఈ పేరు అంటేనే ఇష్టం ఉండదు ఇక' అని అన్నాడు' అని బాక్సర్ చెప్పాడు. ఆ మాటలకు ప్రధాని మోదీ గట్టిగా నవ్వేశారు.

# పటాన్‌చెరులో ఘనంగా ముదిరాజుల బోనాలు



ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు..

## భారీగా తరలివచ్చిన భక్తులు

## పాల్గొన్న బిఆర్ఎస్ నేత మాద్రి పృథ్వీ రాజ్




పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 10: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ వేడుకలు పటాన్‌చెరు నియోజకవర్గంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు ఎట్టయ్య నేతృత్వంలో నిర్వహించిన బోనాల వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఉదయం నుంచే మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అలంకరించి, నెత్తిన బోనమెత్తుకుని ఆలయాల వైపు భక్తిశ్రద్ధలతో తరలివచ్చారు. డప్పుల మోతలు, భక్తిగీతాలు, అమ్మవారి నామస్మరణలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.బోనాల వేడుకల్లో భాగంగా భక్తులు సంప్రదాయ పద్ధతుల్లో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. యువకులు, చిన్నారులు సైతం ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ఇతర సౌకర్యాలను కల్పించారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.



# రామచంద్రాపురంలో అంగరంగ వైభవంగా ఫలహారాల బండి

## బిఆర్ఎస్ నేత పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 10: ఆషాఢ మాస బోనాల పర్వదినాలను పురస్కరించుకుని రామచంద్రాపురంలో ఫలహారాల బండి కార్యక్రమాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పటాన్‌చెరు సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫలహారాల బండి కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి నైవేద్యంగా సమర్పించే ఫలహారాలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగ సందడిని మరింత పెంచారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాల నడుమ ఫలహారాల బండి కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగలను ప్రజలంతా ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు.గూడెం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆషాఢ మాస బోనాల సందర్భంగా నిర్వహించే ఫలహారాల బండి కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు చేసిన ఏర్పాట్లను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్థానిక ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో రామచంద్రాపురం ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, సంబంధిత సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

## అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన తప్పదు

## హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,ఆగస్ట్10: పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది. ప్రకటన వచ్చేవరకు పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తేల్చి చెప్పారు. సోమవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటన ఇచ్చే వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన కొనసాగుతుంది' అని అన్నారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్‌కు రావాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసుల దాడిలో యువతులు, మైనర్లు గాయపడ్డారని అన్నారు. కాల్పులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ 'నేరం'పై ఆయన సమాధానం చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో ఓ విద్యార్థి నీట్‌కు సన్నద్ధమైన తాను సర్వం కోల్పోయానని, తనకు ఏ అవకాశాలు మిగల్లేదని ఆవేదనతో తెలిపాడని రాహుల్ వెల్లడించారు. దిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద విద్యార్థుల ఆందోళన ముగిసి చాలా రోజులవుతునప్పటికీ ఇప్పటి వరకూ వారిపై పోలీసుల దాడికి సంబంధించి అమిత్ షా నోటి నుంచి ఒక్క మాట కూడా పెగల్లేదని రాహుల్ విమర్శించారు. మరోవైపు విద్యార్థులకు క్షమాపణ చెప్పడానికి బదులు వారిని క్షమిస్తున్నానంటూ ప్రధాని మోదీ తీరిక లేకుండా ఉన్నారని ఆక్షేపించారు.

# ఓటు హక్కుపై సర్పంచ్ స్పెషల్ ఫోకస్..!

## మిగిలిన 183 ఓట్లపై వల్లంల సంతోష్ యాదవ్ సమీక్ష

### ఎస్ఐఆర్ చివరి రోజున బీఎల్ఓ, బీఎల్ఏలతో ప్రత్యేక సమావేశం..

### అర్హుడైన ప్రతి ఓటరూ జాబితాలో ఉండాల్సిందేనని స్పష్టం

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్) ప్రక్రియ చివరి రోజుకు చేరుకున్న నేపథ్యంలో, యరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అప్రమత్తమయ్యారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, చూడటమే లక్ష్యంగా మిగిలిన ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిజమైన ఓటరు తన ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యరుగండ్లపల్లి గ్రామ పరిధిలోని 241, 242 పోలింగ్ బూత్‌లలో మొత్తం, 2,543 మంది ఓటర్లు ఉన్నారు. ఇప్పటికే 2,360 మంది ఓటర్ల వివరాలు ఎస్ఐఆర్‌లో నమోదయ్యాయి. ఇంకా 183 మంది ఓటర్ల వివరాలు నమోదు కావాల్సి ఉండటంతో, చివరి రోజున ఈ అంశంపై సర్పంచ్ సంతోష్ యాదవ్ ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.

**బీఎల్ఓ, బీఎల్ఏలతో నేరుగా సమీక్ష**

మిగిలిన 183 మంది ఓటర్ల నమోదు ఎందుకు పూర్తికాలేదనే అంశంపై, సర్పంచ్ బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. ఒక్కో అంశాన్ని పరిశీలిస్తూ, నమోదుకు ఎదురవుతున్న ఇబ్బందులు ఏమిటి? ఎక్కడ ప్రక్రియ నిలిచిపోయింది? ఇంకా ఎవరెవరి వివరాలు సేకరించాల్సి ఉంది? అనే అంశాలపై ఆరా తీశారు. మిగిలిన జాబితాను వెంటనే పరిశీలించి, అందుబాటులో ఉన్న సమాచారాన్ని సమన్వయం చేసుకుంటూ స్పష్టమైన ప్రణాళికతో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

**నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోవద్దు**

ఓటు హక్కు ప్రతి అర్హుడైన పౌరుడికి రాజ్యాంగం కల్పించిన కీలకమైన హక్కు అని, సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ పేర్కొన్నారు. జాబితా పరిశీలనలో అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు కూడా మిస్ కాకుండా చూడాలని, అలాగే అనర్హుల పేర్ల విషయంలో నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు.




ముఖ్యంగా ఎస్ఐఆర్ చివరి రోజున మిగిలిన 183 మంది ఓటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారి వివరాల నమోదు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని స్పష్టం చేశారు.

**ప్రజాస్వామ్యంపై బాధ్యతాయుత దృష్టి**


ఓటర్ల జాబితా అనేది కేవలం పేర్ల నమోదు మాత్రమే కాదని, ప్రజాస్వామ్య ప్రక్రియకు అది పునాది అని సంతోష్ యాదవ్ అభిప్రాయపడ్డారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా చూడటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను అన్వేషించే సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్.. ఇప్పుడు ఓటర్ల జాబితా అంశంపైనా స్వయంగా రంగంలోకి దిగి సమీక్ష నిర్వహించడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఎస్ఐఆర్ చివరి దశలో మిగిలిన 183 మంది ఓటర్ల వివరాలను పక్కాగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. "నిజమైన ఓటు ఒక్కటీ కూడా పోకూడదు.. అర్హుడైన ప్రతి ఓటరూ తన హక్కును వినియోగించుకునేలా చూడాలనే లక్ష్యంతో, సంతోష్ యాదవ్ చేసిన ఈ చొరవకు గ్రామస్థుల నుంచి సానుకూల స్పందన వ్యక్తమవుతోంది.



# ఘనంగా బిఆర్ఎస్ నేత ఆదర్శ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు**

**జిహెచ్ఎంసి కార్మికులకు గొడుగుల పంపిణీ చేసిన సింధూ ఆదర్శ్ రెడ్డి**



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 10: పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, యువ నాయకుడు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాలనీ అధ్యక్షులు, డైరెక్టర్లు, యువ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆదర్శ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆదర్శ్‌రెడ్డి దంపతులు భారతి నగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

**జీహెచ్ఎంసీ కార్మికులకు గొడుగుల పంపిణీ**

ఆదర్శ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు సంపత్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కార్మికులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింధు ఆదర్శ్‌రెడ్డి పాల్గొని కార్మికులకు గొడుగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం ప్రతిరోజూ సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా సంఘాల నాయకులు, కాలనీ అధ్యక్షులు, డైరెక్టర్లు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్-2047కు అనుగుణంగా పెట్టుబడులే లక్ష్యం

**పీపీపీ మోడల్ విడుదల చేసిన ప్రభుత్వం**

అమరావతి,ఆగస్ట్10 :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీపీపీ పబ్లిక్ - ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పాలసీ -2026ను విడుదల చేసింది. స్వర్ణాంధ్ర విజన్-2047కు అనుగుణంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులే ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. రవాణా, లాజిస్టిక్స్, పోర్టులు, విమానాశ్రయాలు, పట్టణ మౌలిక వసతులు, వైద్యం, విద్య, పరిశ్రమలు, పునరుత్పాదక ఇంధనం, పర్యాటకం తదితర రంగాల్లో పీపీపీ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు రూ.1.23 లక్షల కోట్ల విలువైన పీపీపీ ప్రాజెక్టుల పైప్‌లైన్ ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. 2026- 27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,500 కోట్ల స్టేట్ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను ప్రభుత్వం కేటాయించింది. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక మూలధన అవసరాలను విజిఎఫ్ ద్వారా సర్కార్ భర్తీ చేయనుంది. ప్రాజెక్టుల ప్లానింగ్, అప్రైజల్, ప్రొక్యూర్‌మెంట్, అమలు, పర్యవేక్షణకు స్పష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ప్రారంభ దశలో ఆర్థికంగా లాభదాయకంగా లేని, భవిష్యత్తులో ఆదాయాన్ని సమకూర్చే అవకాశం ఉన్న ప్రాజెక్టులకు ప్రాజెక్ట్ వయబిలిటీ బ్రిడ్జి ఫండ్ ద్వారా వడ్డీలేని రుణాన్ని అందించే విధానాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది.÷-రైవేట్ రంగ పెట్టుబడులు, సాంకేతిక నైపుణ్యం, నిర్వహణ సామర్థ్యాలను వినియోగించుకోవడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. నాణ్యమైన ప్రజా సేవలను అందించడంతో పాటు పెట్టుబడిదారులకు అనుకూలమైన మౌలిక వసతుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# కార్పొరేట్ శక్తులకు కేంద్రం కొమ్ముకాస్తోంది: సిఐటియు

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి.. కనీస వేతనం రూ.42 వేలకు పెంచాలి

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్ డిమాండ్

### పటాన్‌చెరులో జైల్ భరో.. పెద్ద సంఖ్యలో కార్మికుల అరెస్టు





పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 10: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ విమర్శించారు. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జైల్ భరో కార్యక్రమంలో భాగంగా పటాన్‌చెరులోని పీఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పెద్ద సంఖ్యలో కార్మికులు రోడ్డుపై నిరసన చేపట్టగా పోలీసులు వారిని అరెస్టు చేసి పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ఆరోపించారు. ఈ కోడ్‌ల అమలుతో కార్మికులు తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 12 గంటల పని చేయించేందుకు పరిశ్రమల యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం యూనియన్లు ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛను పరిమితం చేసేలా, యాజమాన్యాలకు అధిక స్వేచ్ఛ కల్పించేలా లేబర్ కోడ్‌లలో నిబంధనలు ఉన్నాయని ఆయన అన్నారు. దీంతో పరిశ్రమల్లో కార్మికులపై దోపిడీ మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రూ.42 వేల కనీస వేతనం ఇవ్వాలి దేశంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాన్ని రూ.42 వేలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని మల్లికార్జున్ డిమాండ్ చేశారు. ఢిల్లీ, నోయిడా ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని గతంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనాలు అందేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీని కొనసాగించాలిగ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని గతంలో వామపక్షాల పోరాటాల ఫలితంగా తీసుకొచ్చారని మల్లికార్జున్ అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేయకుండా పథకం పేరును మార్చి నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.కూలీలకు వేతనాలు పెంచకుండా పని ప్రదేశాల్లో ఫొటో క్యాప్చర్ వంటి కొత్త విధానాలను అమలు చేయడం వల్ల కూలీలు పని దినాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని మరింత బలోపేతం చేసి గ్రామీణ కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు, విద్యార్థుల ఉద్యమాలకు మద్దతు రైతులు గిట్టుబాటు ధర కోసం దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించారని, గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో ఏడాది పాటు ఉద్యమించి వాటిని వెనక్కి తీసుకునేలా చేశారని మల్లికార్జున్ గుర్తుచేశారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. దేశంలో పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని విమర్శించారు. ధరలను నియంత్రించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, ఇతర ప్రజా వర్గాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధమవుతున్నాయని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నిర్వహిస్తున్న జైల్ భరో కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల నిరసనకు నిదర్శనమన్నారు. భవిష్యత్తులో నిర్వహించే అన్ని ప్రజా ఉద్యమాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మాణిక్యం, బి. నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎం.డి. వాజిద్ అలీ మాట్లాడారు. సిఐటియు నాయకులు యాదగిరి, ఎం. అనంతరావు, నల్లగండ్ల రాజు, శాంతాకుమార్, పోచయ్య, శ్రీధర్, టి. సుధాకర్, సదాశివరెడ్డి, గంగాధర్, మూర్తి, సురేష్, బి. జయరాం తదితరులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.